నవతెలంగాణ
వరంగల్
1
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి పీ ప్రావీణ్య పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని ఓటరు తుది జాబితా ప్రచురించినట్లు నేడొక ప్రకటనలో తెలిపారు. బుధవారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం వరంగల్ జిల్లాలో మొత్తం 7,33,454 మందిఓటర్లు ఉన్నారని, నర్సంపేట నియోజకవర్గంలో 2,26,617 మంది, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 2,46,282 మంది,వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,60,555 ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. వీరితో పాటు మూడు నియోజకవర్గాలలో కలిపి మొత్తం 590 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహశీల్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామని చెప్పారు. జిల్లాలో ఇంకా ఎవరైనా అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేనట్లయితే వెంటనే ఓటరుగానమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

పద్మశాలీ సొసైటీకి రూ.10 లక్షల ప్రొసీడింగ్ కాపీ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండ గ్రామంలో నూతనంగా రూ.10 లక్షల తో నిర్మిస్తున్న మార్కండేయ పద్మశాలి సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరిమిళ్ళ దుర్గారావు ఆధ్వర్యంలో మార్కెండయ్య పద్మశాలి సొసైటీ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కొంగ యాకంతం, చెన్నూరు వెంకటేశ్వర్లు,మార్గం యాకాద్రి, కుడికాల సుశీల్, కొంగ సమ్మయ్య, చెన్నూరి సదానందం, మార్గం రవీందర్, కొంగ భాస్కర్, కొంగ పార్థసారథి, ఊరుగొండ బక్కయ్య, ఊరుగొండ మోహన్, కొంగ దేవయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సదరం స్లాట్ కోసం వికలాంగుల పాట్లు..!

- గంటల తరబడి లైన్‌లో వేచిఉన్నా బుకింగ్‌కాని దుస్థితి
- నిరాశతో వెనుదిరిగిన అర్హులైన లబ్ధిదారులు



నవతెలంగాణ-వరంగల్

సదరం స్లాట్ బుకింగ్ కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు మీసేవ కేంద్రాలలో లైన్లో నిలబడిన సైట్ ఓపెన్ కాకపోవడంతో అర్హులైన బాధితులు వెను తిరిగి వెళ్ళిన దుస్థితి చోటు చేసుకుంది. వరంగల్ జిల్లాలో అర్హులైన ఆసరా పెన్షన్ బాధితులు బుధవారం స్లాట్ బుకింగ్ చేసుకోవడంకోసం మీసేవ కేంద్రాల ఎదుట బారులు తీరారు. పిల్లలతో కొంతమంది రావడం మరి కొంత మంది మానసిక వికలాంగులు, వృద్ధులు అందులు మీసేవ కేంద్రాల్లో ఉదయం నుండి స్లాట్‌బుకింగ్ కోసం వచ్చారు. ఆకలి తో అలమటిస్తూ నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులుఎదుర్కొన్నారు. కొంత మంది మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఇక్కడ స్లాట్ బుకింగ్ కాదని బోర్డులు పెట్టుకుంటున్నారు ఎక్కడ స్లాట్‌బుకింగ్ చేస్తారని తెలుసుకొని అక్కడికి అర్హులైన ఆసరా పింఛన్ల బాధితులు వస్తున్నారు. అధికారులు నెలలో ఒకసారి ఆసరా పెన్షన్‌కోసం స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి ఒక్కరోజుగడువు ఇచ్చినప్పటికీ అందులో 10 నిమిషాలు కూడా సైట్ ఓపెన్ కాకపోవడంతో వచ్చి న అర్హులైన బాధితులు తీవ్ర ఇబ్బందిపడ్డారు.

రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు, శారీరక, మా నసి క వికలాంగులకు, అంధుల కు చేయూతనందించడం కోసం ప్రత్యేకంగా ఆసరా పింఛన్లు అంద జేస్తున్నామని ప్రచారం చేస్తున్నప్పటికీ, మీసేవ కేంద్రానికి స్లాట్ బుకింగ్ చేసుకోవడానికి వస్తే సైట్ ఓపెన్ కాకపోవడంతో వచ్చిన అర్హులైన బాధితులకు ఆసరా పింఛన్ అందని ద్రాక్షగానే మిగిలి పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్లాట్ బుకింగ్ కోసం ఉదయం నుంచి ఉన్నా : మాలోతు జగ్యా, వికలాంగుడు



ఆరు నెలల నుంచి వెళ్లి సదరం స్లాట్ బుకింగ్ కోసం తిరుగుతున్న ఇప్పటికీ స్లాట్ బుకింగ్ కాలేదు ఉదయం నుండి సాయంత్రం వరకు మీసేవ కేంద్రం లో ఎదురుచూసిన చివరకు ఇద్దరికి మాత్రమే స్లాట్ బుకింగ్ అయింది మిగతా వారికి బుకింగ్ కాలేదు. ఎక్కువసేపు స్లాట్ కోసం సమయంఇస్తే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది.

సదరం స్లాట్ కోసం ఆరు నెలలు : రాజశేఖర్ కొమ్మాల వరంగల్



వరంగల్ జిల్లా కొమ్మాల గ్రామం సదరం స్లాట్ బుకింగ్ కోసం ఆరు నెలల నుండి మీసేవ కేంద్రం చుట్టూ తిరుగుతున్న నెలలో ఒకసారి ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు చెప్పినప్పుడు ఉదయమే మీ సేవ సెంటర్‌కు వచ్చి లైన్‌లో నిలబడి ఎదురుచూ సినప్పటికీ సైట్ ఓపెన్ కాకపోవడంతో నిరాశతో వెళ్తున్న సదరం స్లాట్ బుకింగ్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న. జిల్లాస్థాయి ఉన్నతాధికారులు గ్రామీణ ప్రాంతవికలాంగులపట్ల దయ చూపి ఇబ్బందులు కలుగకుండా తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ

దూర విద్యా విధానంలో ఓపెన్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్మీడియేట్ ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నెక్కొండ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వడ్డెబోయిన రమణ తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ దూర విద్య విధానం లో చదువు మానివేసిన విద్యార్థులు పెంపొందించుకోవడానికి, క్రింది స్థాయి ఉద్యోగస్తులు ప్రమోషన్ పొందడానికి విద్యతోపాటు సమానమన్నారు. పది లోపు చదినవారు, పది పాసైనవారు ఇంటర్ విద్య ను తెలంగాణ ఓపెన్ స్కూల్ విద్యవిధానంలో ఆరునెలలలో పూర్తి చేయవచ్చన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ బడి మానేసిన విద్యార్థుల చదువుకు ఒక వరం లాంటి దని, ఈ అవకాశాన్ని మధ్యలో చదువు మానేసినటువంటి అభ్యర్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 16 నుంచి ఓపెన్ ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు ఉన్నాయన్నారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల 30 వరకు అవకాశం ఉందని, అడ్మిషన్ల కోసం కోఆర్డినేటర్ వడ్డెబోయిన రమణ, అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ ఏ శ్రీదేవి, యం.నర్సయ్యలనుసంప్రదించాలన్నారు. రెగ్యులర్ విద్యార్థులకు గురువారం నుంచి సంగ్రహాత్మక మూల్యాంకనము పరీక్షలు ఈనెల 11 వరకు జరుగుతాయని విద్యార్థులందరూ పరీక్షలు హాజరుకావాలన్నారు.

మా చెరువులో చేపలు మేమే పడతాం

నవతెలంగాణ-పర్వతగిరి



అనాధిగా వస్తున్న సాంప్రదాయానికి విరుద్ధంగా మా చెరువులో ఇతరులు చేప విత్తనాలు వేస్తే సహించేదిలేదని మా తండా చెరువులో మేమే చేపలు పడతామని మొత్యతండా గిరిజనులు ప్రభుత్వానికి విన్నవించారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని మొత్య తండాలోని ఊర చెరువుకు పూర్వం నుండి ప్రభుత్వానికి రుసుము చెల్లించి చేపలు పట్టుకుంటున్నామన్నారు. గతంలో రావూరు గ్రామ పరిధిలో ఉన్నామని, అయినా గ్రామానికి చెందిన ఇతరులు ఎవరు కూడా మా చెరువులో చేపలు పట్టలేదని, కేవలం మూడుతండాలకు చెందిన గిరిజనులం మాత్రమే చేపలు పట్టుకుని సొంతానికే వాడుకున్నామని తెలిపారు. కానీ ఇటీవల మండల పరిధిలోని కల్లెడకు చెందిన ముదిరాజ్‌లు మా గ్రామానికి చెందిన ఊర చెరువులో చేపలు పెంచుకోవడానికి ప్రభుత్వం నుండి అనుమతి పొందామని తెలుపుతున్నారని దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచెరువు, మా భూములు, మా రెవెన్యూ శివారు మాకే సొంతమని, దీనిపై ఉన్నతాధికారులు పరిశీలించి, గ్రామానికి చెందిన గిరిజనులకు చెందే విధంగా ప్రభుత్వ అనుమతి ఇవ్వాలని, ఇందుకు ప్రభుత్వానికి రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని, త్వరలోనే మండల, జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీను నాయక్, సర్పంచ్ బాదావత్ జ్యోతి రవి, ఉప సర్పంచ్ భూక్య నరేష్, మాజీ సర్పంచ్ బానోతువిజయ్, దీప్లానాయక్ గిరిజనులు పాల్గొన్నారు.

ఏఐఏవైఎస్ మండలం అధ్యక్షునిగా రాజేష్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చింత నెక్కొండకు చెందిన నాగెల్లి రాజేష్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడుగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు పాల రవికుమార్ నియామక పత్రం బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు బడుగుబలహీన వర్గాల ప్రజలు వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారిని ఏకతాటి పైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసునూరి సుమన్, బంధసుధాకర్, జే సుప్రవీణ్, మార్త రాజేష్, కొంగర జగన్మోహన్, జంగిలి సుభ ద్ర, రాజేశ్వర్ (రాజన్న), ఎం.ప్రసంగిపాల్, పోరెల్ల సందీప్, జన్ను భానుష్, ఇల్లందుల అరుణ్, వీ.రమేష్, కొమ్ము సాయికుమార్, చౌరమ్ శశిధర్, మోహన్, ప్రేమ్, ఆనంద్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని కొండోజు సుదర్శనాచారి ఇటీవల మతి చెందగా సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు బుధవారం దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వీరితో పాటు చింతకుంట్ల కిష్టయ్య, పూసల రఘు, వేమునూరి సందీప్, సతీష్ రాఘవ తదితరులు ఉన్నారు.

వర్షపునీటిని తొలగించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట ఆదర్శ కాలనీలో చిన్న వర్షానికి సైతం రోడ్డుపై నీరు నిలిచింది. కాలనీ వాసులకు ఇబ్బందికరంగా మారింది. వర్షపు నీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా వ్యాపిస్తుండడంతో ఇబ్బందిగా ఉన్నట్లు కాలనీవాసులు బైరీ ఈశ్వర్, బైరీ ప్రవీణ్, తదితరులు తెలిపారు. కార్పొరేటర్, మున్సిపల్ సిబ్బంది తక్షణమే స్పందించి నీటిని తొలగించి రోడ్డును పరిశుభ్రంగా మార్చాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని, సీజనల్ వ్యాధులు, విషజ్వరాల బారిన పడకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మల్లికయాదవ్ మృతితీరనిలోటు : దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం రెడ్లవాడకు చెందిన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక యాదవ్ (39) బుధవారం అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఎఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బాధిత కుటుంబానికి సంతాపం తెలియజేసి పరామర్శించారు. మల్లిక్ యాదవ్ మృతి పార్టీకి తీరని లోటని పార్టీ చురుకైన నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరి ప్రసాద్, ఈదునూరి సాయికృష్ణ, బండి శివ కుమార్, రావుల మైపాల్ రెడ్డి, ఈదునూరి దిలీప్, సింగం ప్రశాంత్ తదితరులు సంతాపం తెలియజేసి పరామర్శించారు. మల్లిక యాదవ్ మృతికి రెడ్లవాడ సొసైటీ చైర్మన్ జలగం సంపత్ రావు,సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్, ఆవుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ బర్ల వీరభద్రయ్య, గడిదాసు వేణుగోపాల్, రత్నయ్య, కిషన్, భాస్కర్‌లు సంతాపం తెలిపారు.

అభివృద్ధిలో రోల్‌మోడల్‌గా తెలంగాణ : ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్రంలో పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లో గణనీయమైన అభివృద్ధిని తీసుకువచ్చి దేశానికే ఆదర్శంగా నిలిపారని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. పర్వతగిరి మండలంలోని మాల్యతండా, గుగులోత్‌తండా, తూర్పు తండా, ఏనుగల్లు గ్రామాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి బుధవారం రూ.12.65 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు కోలాటాలు, డప్పు చప్పుల్లు, డిజే పాటలతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్ళపెల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణ పల్లెలు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయని తెలిపారు. పల్లెప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే మార్గదర్శిగా సీఎం కేసీఆర్ గారు నిలుపుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ గారని అన్నారు. రైతుబంధు, బీమా, 24 గంటల కరెంట్, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా రెండు పంటలు పండిస్తున్నారని వెల్లడించారు.అనంతరం ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయిన పెల్లి వినోద్ కుమార్ మాట్లాడారు.రాష్ట్రం లో అన్ని వర్గాల అభివద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాల రూపకల్పన చేయడమే కాకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివద్ధి మన కళ్ళ ముందు కనిపిస్తోందని, పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, జెడ్పీటీసీ బానోతు సింగులాల్, ఏఎంసి వరంగల్ మాజీ చైర్మన్ తక్కళ్ల పెల్లి నారాయణ రావు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,పిఎసిఎస్ చైర్మన్ లు మనోజ్‌కుమార్, దేవేందర్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లు ఏకాంతం రతన్ రావు,యుగెంధర్ రావు, రైతుబంధు మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, ఏనుగల్ బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మాసాని వెంకట్, ఆయా గ్రామాల సర్పంచులు బోడ సుజాత, మోతీలాల్, బానోతువిజయ, ధంశెట్టి సంధ్యారాణి, ఎంపీటీసీలు కోల మల్లయ్య బానోత్ భాస్కర్, గంధం బాలరాజు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కనీవిని ఎరగని రీతిలో సంక్షేమ సభ

- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-వరంగల్

అక్టోబర్ 6న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరగనున్న అభివృద్ధి, సంక్షేమ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు రానున్నట్లు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ తెలిపారు. ఈ సభ జరగనున్న ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో బుధవారం ఎమ్మెల్యే నరేందర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల కుటుంబాలకు 15వేల మందితోపాటు వారి కుటుంబాలతోపాటు మిగతా ప్రజలు సుమారు 60వేలమందితో సమావేశం జరుగనుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 2200 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 1100 దళిత బంధు, 4,086 దిసెబల్ పెన్షన్స్, 3000 గృహలక్ష్మి, 786 కల్యాణలక్ష్మి, 60 షాదీముబారక్, 180 మందికి కుట్టుమిషన్లు పంపిణీ, 381 మంది రైతులకు పంటనష్ట పరిహారాలు, 18 మంది ప్రైవేట్ సెక్టార్‌లో ఆర్గనైజర్‌లో ఉన్న వారికి స్థల పంపిణీ చేయడం జరుగుతుందని, తెలంగాణలో ఎన్నికల శంఖారావం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచే జరగనుందని అన్నారు.

ప్రభుత్వ భూములు పంపిణీ చేసే వరకు పోరాటం



నవతెలంగాణ-నెక్కొండ

నిరుపేదలైన ప్రజలకు ప్రభుత్వ భూములను ఆవాస ప్రాంతాలుగా కేటాయించి పంపిణీ చేయాలని, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు రక్షణ కల్పించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. నెక్కొండలోని అతిథిగృహంలో బుధవారం ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలనే అంశంతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి సీపీఐ, ఎంసీపీఐ, బీజేపీ, కాంగ్రెస్, వివిధ పక్షాల నాయకులు హాజరయ్యారు. సీపీఎం ఆధ్వర్యంలో పేదలు వేసుకున్న స్థలాల్లో పేదలకు ఇండ్ల పట్టాలిచ్చి, ప్రభుత్వ భూమిని రక్షించేంతవరకు పేదల పక్షాన పోరాడేందుకు తాము సిద్దంగా ఉన్నామని కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, ఎంసిపిఐ పార్టీల ప్రతినిధులు అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించారు. ప్రభుత్వ భూమిని రక్షించడంలో అధికార యంత్రాంగం విఫలమైందని, జిల్లా కలెక్టర్ ఆదేశాలను సైతం అమలు చేయడంలో రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్య ధోరణిని అలంబిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, సిపిఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు, బిజెపి మండల నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, సిపిఎం పట్టణ కార్యదర్శి పలుసం ముత్తయ్య, కవిత, అనూష, విజయ, యశోద, హైమా, బుజ్జి, బాలు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనమే లేని బీజేపీకి మూడుపూలు, ఆరు కాయలా ?

- మండలంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సుడిగాలి పర్యటన
- 14.26 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గ్రామ పంచాయతీ భవనాలు, క్రీడా ప్రాంగణాలు ప్రారంభం



నవతెలంగాణ-సంగెం

పరకాలలో బీజేపీకి విత్తనమే లేదు అటువంటి వారికి మూడుపూలు, ఆరు కాయలు ఎలా వస్తాయని ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి అన్నారు. మండలంలోని వంజరపల్లి, కుంటపల్లి, సంగెం, సోమ్లతండ తీగరాజుపల్లి గ్రామాల్లో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. వంజరపల్లి గ్రామంలో రూ.4 కోట్ల5లక్షలతో వంజరపల్లి నుండి ఊకల్ వరకు నూతన బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, రూ. 25.50 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన అంతర్గత సిసి రోడ్లు,క్రీడా ప్రాంగణంలో ప్రారంభం చేశారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరెలు సంగెం మండలం వంజరపల్లిలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు.మహిళల అభివద్ధికి కషి చేస్తూ, వారికి అండగా నిలిచి, వారి ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఎమ్మెల్యే అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని కోరారు. కుంటపల్లిలో ఎమ్మెల్యే పర్యటించి రూ. 1కోటి38 లక్షల 40 వేల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయ తీ భవనం, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతివనం, అంతర్గత సిసి రోడ్లు, డంపింగ్ యార్డ్ ను ప్రారంభం, పిడబ్ల్యుడి రోడ్డు నుండి కుంటపల్లి వరకు నూతనరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కుంటపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గ్రామ పొలిమేరలో గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి బైక్ లపై ర్యాలీగా వస్తు గ్రామంలోని అన్ని కాలనీలు తిరుగుతూ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.47.00 లక్షలతో మండల మహిళా సమైక్య భవనం, రూ.12.60 లక్షలతో స్మశాన వాటిక, రూ.55 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, రూ.25 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం, రూ.25.00 లక్షలతో పద్మశాలి భవనం, రూ.2.50 లక్షలతో డంపింగ్ యార్డ్, రూ.7.50 లక్షలతో పల్లె ప్రకతి వనం,రూ.36.41 లక్షలతో సొసైటీ గోదాం, రూ.5.41లక్షలతో సొసైటీ కార్యాలయ భవనం ప్రారంభించారు.ఏనాడూ కూడా గత ప్రభుత్వాలు పండుగలను ప్రభుత్వం నిర్వహించలేదని, తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ పాలనలో సర్వమతాలను గౌరవిస్తూ ప్రభుత్వ ఖర్చులతో పండుగలు నిర్వహిస్తున్నారని అన్నారు . సోమ్లాతండాలో రూ.10లక్షలతో సోమ్లతండలో, రూ.10 లక్షలతో పుటాన్‌తండాలో నూతనంగా వేసి సీసీ రోడ్లు ప్రారంభం,రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.3కోట్లతో సోమ్లతండ నుంచి పుటాన్‌తండ రోడ్డు,రూ.2కోట్ల 40 లక్షలతో సోమ్లతండ నుంచి షాపూర్ రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, డిఆర్డిఏ పిడి సంపత్‌రావు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయగౌడ్, డిసిసిబి చైర్మన్ మారినేని రవీంద్రరావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నరహరి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు, సర్పంచులు పెంతల స్రవంతి అనిల్, కావటి వెంకటయ్య, రామ గోపాల్, మంగ్యా నాయక్, కక్కెర్ల కుమారస్వామి, సట్ల రాజు, గూడ కుమారస్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పి ఆర్ డి ఈ జ్ఞానేశ్వర్ ఏఈ రమేష్ ఏపిఎం కిషన్, సొసైటీ చైర్మన్లు వేల్పుల కుమారస్వామి, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

15 శాతం ఐఆర్‌ను ప్రకటించాలి : టీఎన్‌జీవోస్

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మధ్యంతర భృతి జీవో 133 అనుసరం 5 శాతం ఐఆర్‌ను ఒప్పుకునేది లేదని టీఎన్‌జీఓస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అన్నారు. టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన బుదవారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు ఐదు శాతం మధ్యంతర భృతి (ఇంటీరియం రిలీఫ్) ప్రకటించి జీవో 133 విడుదల చేసిందనీ,ఈ ఐదు శాతం ఐ ఆర్ ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని స్పష్టం చేశారు. పెండింగ్ డిఎలను విడుదల చేయాలని టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌లు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కలిసి కోరగా దానికి స్పందిస్తూ పెండింగ్‌లు ఉన్న రెండు డీఏలను, విడుదల చేస్తామని, హామీ ఇచ్చారన్నారు. 15శాతం ఐఆర్ ను ప్రకటించాలని, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, ఈ హెచ్ఎస్‌పై ప్రకటన చేయాలని, సీపిఎస్ రద్దు చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లింపు తక్షణమే చే యాలని, ప్రతినెలా 1న ఉద్యోగుల జీతాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజు వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు జిల్లా ఉపాధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ గద్దల రాజు మురళీధర్ రెడ్డి సంయుక్త కార్యదర్శి తోటచందర్‌రావు, దుర్గారావు, సిటీ అధ్యక్షులు వెలిశాల రాజు, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కేతపాక సునితరాజు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రామక్రిష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు స్పోర్ట్స్‌కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేతపాక సునితరాజు, జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్‌లు హాజరైమాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుపేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంద న్నారు. ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ చీరలను లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాంకిషన్‌రాజ్, ఎంపీఓ రవిబాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనుగు తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం : ఎంపీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

యువత క్రీడలలో రాణించినప్పుడే మానసిక ఉల్లాసంతో చదువుల్లో రాణిస్తారని ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజులు అన్నారు. బుధవారం ఆత్మకూర్ మండల పరిషత్ కార్యాలయంలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువతీ యువకులు చెడుమార్గం పట్టకుండా ఏదైనా ఆటలో రాణిస్తే బహుమతులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చేతన్‌రెడ్డి, ఎంపీటీసీల మండలం అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, బొమ్మగాని భాగ్య రవి, సర్పంచులు మచ్చికయాదగిరి, మాదాసిఅన్నపూర్ణరాజు,కంచ రవికుమార్,రంపీసా మనోహర్, రబియాబి హుస్సేన్, జిల్లాల రాజేశ్వరి రాజు, పిఇటి లు గ్రేస్,కిషన్, సూపరింటెండెంట్ వసంతరామ్, యాదగిరి, రవికుమార్, బుచ్చిరెడ్డి,సతీష్,అనూష,కల్యాణి, సునీల్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతిపై ప్రభుత్వం పునఃసమీక్ష చేయాలి

- **టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెంరాజు**

నవతెలంగాణ-హన్మకొండ

రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రకటించిన ఐదు శాతం మధ్యంతర భతిని పున:సమీక్ష చేసి వెంటనే 15 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. మంగళవారం పత్తిపాక పాఠశాల ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెండెం రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేయడం స్వాగతిస్తున్నామని కానీ మధ్యంతర భతి కేవలం ఐదు శాతం మాత్రమే శోచనీయమని ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మూడు డీఏలు ప్రకటించాల్సి ఉందని అవి ప్రకటించకుండా మరోవైపు మధ్యంతర భృతి 5శాతం ఇచ్చి ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర నిరాశ నిస్పృహలకు గురిచేశారన్నారు. పీఆర్‌సీ కాల పరిమితిని కూడా మూడు నెలలకు తగ్గించాలని, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలిచి మధ్యంతర భృతి ప్రకటన చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా రాష్ట్ర ప్రభుత్వం గత పిఆర్సి లోనే 36 నెలలు ఉద్యోగ ఉపాధ్యాయులకు బకాయిలు ప్రకటించకుండా కేవలం 24 నెలల పిఆర్సి మాత్రమే ప్రకటించారన్నారు. ఇప్పటికీ పిఆర్సి బకాయిలు చెల్లించలేదని వెంటనే పెండింగ్ బిల్లులు తక్షణం చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా బాధ్యులు రమేష్, పీఈటి సంఘ నాయకులు దేవేందర్, హెచ్‌ఎంలు మాధవి, సంధ్యారాణి, ఉపాధ్యాయులు రఘు, రషీద్ నాగరాజు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

అపోలో క్లినిక్స్ ప్రారంభించిన దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

ప్రఖ్యాత అపోలో హాస్పిటల్స్, అపోలో హెల్త్, లైఫ్‌స్టైల్ లిమిటెడ్ గ్రూప్‌లో భాగమైన అపోలో క్లినిక్స్ నూతన బ్రాంచ్‌ని బుధవారం బాలసముద్రంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, అపోలో నేషనల్ హెడ్ తరుణ్ గులాటిలు మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో నేషనల్ హెడ్‌తరుణ్ గూలటి మాట్లాడుతూ మెడికేర్‌లో భారత దేశం అత్యంత విశ్వసనీయ పేర్లలో అపోలో ఒకటని ఈ క్లినికల్ సదుపాయం అద్భుతమైన నిపుణులు, అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణతో ఒకే కేంద్రంలో అన్ని సేవలను అందిస్తుందన్నారు.బాలసముద్రంలో మేము అపోలో షుగర్ క్లినిక్‌లను, డెంటల్ క్లినిక్‌ని, మల్టీ స్పెషాలిటీ ఓపీడీ కలిగి ఉన్నామని అపాయింట్‌మెంట్ బుకింగ్, హోమ్ శాంపిల్ కలెక్షన్ కోసం 0870 4545143, 0870 3545143 కు కాల్ చేయాలని కోరారు.

హత్యకేసులో ఐదుగురు నిందితుల అరెస్టు

- **ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు సీజ్ : ఏసీపీ**



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సోషల్‌మీడియా మండల ఇంచార్జి తుమ్మల రాజు (30) హత్యకేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి వారు వినియోగించిన ఆటోను రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు వెల్లడించారు. వరంగల్ నగర పోలీసు కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఆదేశాల మేరకు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాజీపేట ఏసీపీ నిందితుల వివరాలను వెల్లడించారు. మడిపల్లి గ్రామానికి చెందిన తుమ్మల రాజు అనంతసాగర్‌కు చెందిన బైకాని కుమారస్వామి కూతురును వేధిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో బైకాని కుమారస్వామి, అతని కుమారుడు శివకుమార్, అతని భావమరిది ఎల్లబోయిన అనిల్, అతని అల్లుడు సంజీవ్ కలిసి తుమ్మల రాజును ఎలాగైనా హత్య చేయాలని పథకం పన్నారు. పథకం ప్రకారం ఒకరోజు న్యూశాయంపేటకు చెందిన కుమారస్వామి మనుమరాలు చదువుతున్న పాఠశాల దగ్గర రాజు తిరుతున్నట్లు సమాచారం తెలిసి రెండు సార్లు అక్కడే చంపివేసేందుకు కుట్ర చేశారు. అయితే ఆ రోజు రాజు రాకపోవ డంతో హత్యచేయడం కుదరలేదు. ఈ క్రమంలో సెప్టెంబర్ 30న సా యంత్రం తుమ్మల రాజు అనంతసాగర్‌లో తిరుగుతున్నట్లు గుర్తించారు. బైరగోని కుమారస్వామి కేతమ్మ మిగతా వారిని పిలిచి అతడిపై దాడి చేసి కొట్టుకుంటూ ఇంట్లోకి తీసుకెళ్ళి కాళ్ళు, చేతులను తాడుతో కట్టేసి ఆటోలో జయగిరి గ్రామం మీదుగా ఉన్న ఎస్సార్‌ఎస్పీ కెనాల్ నీటిప్రవాహంలో పడేసి నిందితులు తప్పించుకున్నారు. మృతుడు రాజు డెడ్‌బాడీ కోసం హసన్‌పర్తి పోలీసులు నాలుగు బృందాలుగా విడిపోయి రెండు రోజులు శోధించిన అనంతరం వర్ధన్నపేట కట్ర్యాల గ్రామం కెనాల్ వద్ద గుర్తించారు. తుమ్మల రాజు శవం దొరికిందని తెలిసి బుధవారం రోజు అనంతసాగర్ గ్రామస్తుడైన వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి వద్దకు వెళ్లి జరిగిన విషయం తెలపగా నిందితులను పోలీసు వారి ముందు హాజరుపరిచారు. నిందితులు చంపడానికి ఉపయోగించిన ఆటో, రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం పర్చుకొని మృతుడి భార్య రవళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపర్చనున్నట్లు కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితులలో అనంతసాగర్‌కు చెందిన బైకాని కుమారస్వామి, బైరగాని శివప్రసాద్, నర్సంపేట మండలం నాగుర్లపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎల్లబోయిన అనిల్, అనంతసాగర్‌కు చెందిన బైకాని కేతమ్మ, న్యూశాయంపేటకు చెందిన మామిండ్ల సంజీవ్‌లు ఉన్నారు. బుధవారం హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు, హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపితో పాటు ఎస్సైలు కందుల అశోక్‌కుమార్, ఎండీ.వలి, ఎం.రాజు, సురేష్, ఏఎస్సై జనార్ధన్, క్రైం కానిస్టేబుల్ క్రాంతికుమార్, కానిస్టేబుళ్ళు విద్యాసాగర్, నాగరాజు, సదానందం, రత్నాకర్, రాజశేఖర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం పట్టుచీరలను బతుకమ్మ కానుకగా అందిస్తుందని ఎంపీపీ మార్క సుమలత రజినీకర్ అన్నారు. బుధవారం మండలంలోని హౌస్‌బుజుర్గ్‌లో బతుకమ్మ చీరలను ఎంపీపీ మార్క సుమలత రజినీకర్,సర్పంచి రబియాబి హుస్సేన్ పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూబతు కమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరూ సంతోషంగా ఉండడం కోసం మహిళలందరికీ పుట్టింటి పట్టుచీరను ఉచితంగా అందిస్తుందన్నారు.ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ,ఉప సర్పంచ్ లావణ్య బాలకష్ణ ,వార్డు మెంబర్లు హుస్సేన్,మాజీ సర్పంచ్ రజిత గ్రామస్తులు పాల్గొన్నారు.

దామెర : మండలంలో ముమ్మరంగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఒగ్లులాపూర్, ఊరుగొండ, దామెర, కోగిలవాయి గ్రామాల్లో సర్పంచ్‌లు పంపిణీ చేశారు. దామెరలో జెడ్పీటీసీ కల్పనా కష్ణమూర్తి, ఏపీఎం ఝాన్సీ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా



- **సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యంకు వినతి**



నవతెలంగాణ-హన్మకొండ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సీఎంతో చర్చించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, వేల్పుల సారంగపాణిలు మాట్లాడుతూ వారం రోజులుగా గత 18 నెలలుగా చాలీచాలని వేతనాలు నెలకు ? రూ.1000 జీతంతో పనిచేస్తున్నామని అనేక పోరాటాల ఫలితంగా 2022 మార్చిలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో రూ.2వేల జీతం పెంచుతున్నట్లు ప్రకటించి ఆ పెరిగిన జీతం కూడా నేటికీ ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు వంటనిర్వాహణ కోసం ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ బిల్లులు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఉద్యోగ భద్రత, గుర్తింపుకార్డు, ఎలాంటి హక్కులులేకుండా పనిచేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా వారిని రోడ్డుపై నెట్టివేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు, వంటపాత్రలు, అంగన్‌వాడీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు కోడిగుడ్లు స్కూళ్లకు పంపించాలని, సరిపడా గ్యాస్, యూనిఫామ్ ఇవ్వాలనే డిమాండ్లను పరిష్కరించాలని అనేకసార్లు ప్రభుత్వం దష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోవడంతో సమ్మె చేస్తున్నామని వారుతెలిపారు. కావున ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రితో మాట్లాడి మా సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యలకు అందించారు. సందర్భంగా వినయ్‌భాస్కర్, సారయ్యలు సమస్యల పరిష్కారానికి మా వంతు కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పద్మ శాంత, పర్వీనా, సంధ్య, లక్ష్మీ, సరోజ, హైమా, రజిత, సుల్తానా, శారద, రమ, శ్రీవాణి, సమత, పుష్పలీల, స్వప్న, సరళ తదితరులు పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేసిన వారికే మంత్రి పదవులు

- **కేసీఆర్, కేటీఆర్‌ల కనుసన్నల్లోనే నకిలీ యూనివర్శిటీలు**
- **బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్**



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

యూనివర్సిటీలో నడిపించేది వైస్‌ఛాన్స్‌లర్ కాదు వారి వెనుక అదశ్య శక్తిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఉండి నడిపిస్తున్నాడని కాకతీయ వర్సిటీలో పీహెచ్‌డీ అడ్మీషన్లలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరపాలని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. కాకతీయ వర్సిటీలో పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని గత 29 రోజులుగా యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపి ముందుగా వారికి పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. అనంతరం బీఎస్ఎఫ్ యూనివర్సిటీ ఇంచార్జి బొట్ల మనోహర్ అధ్యక్షతన వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో వర్సిటీలన్నీ పోలీసు నిర్బంధంలో కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యను వ్యాపారంగా చేసుకుని కోట్ల రూపాయలకు యూనివర్సిటీ లో పీహెచ్‌డి, ఇంజనీరింగ్ సీట్లు, మెడిసిన్ సీట్లు అమ్ముకున్నోళ్లకే ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి పదవులు కట్టబెట్టారన్నారు. కేసీఆర్, కేటీఆర్ కనుసన్నల్లోనే రాష్ట్రంలో నకిలీ వర్సిటీల ఏర్పడ్డాయన్నారు. గురునానాక్, శ్రీనిధి, కావేరీ వంటి ఇంజనీరింగ్ కాలేజీలు నకిలీ యూనివర్సిటీల పేరుతో వేలాది మంది విద్యార్థులకు అడ్మీషన్లు ఇచ్చి ఘోరంగా మోసం చేశాయన్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి తెలియకుండా రాష్ట్రంలో నకిలీ యూనివర్సిటీలు వెలిశాయా ? అని ప్రశ్నించారు. కాకతీయ వర్సిటీ నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్ష ఇంటర్వ్యూ మార్కులు వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి సబితకు, మంత్రి మల్లారెడ్డికి పీహెచ్‌డీ విలువలు తెలియదన్నారు. వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవినీతి, అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో అక్రమాలు జరిగితే ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి ఏం చేస్తున్నట్లని ప్రశ్నించారు ? ఆయన తక్షణమే విద్యాశాఖ మంత్రిని మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మూడు లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో వర్సిటీలకు ఎంత బడ్జెట్ కేటాయించారో వాటి వివరాలు బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థులు రాజకీయ నాయకులు కాకూడదనే కుట్రతో కేసీఆర్ వర్సిటీలపై పోలీసు నిర్బంధం కొనసాగిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఎన్నడూ వర్సిటీలను సందర్శించలేదని విమర్శించారు. వర్సిటీ తరగతి గదుల్లో, ప్రయోగశాలల్లో ఉండాల్సిన పీహెచ్‌డీ విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారని అన్నారు. పిరికిపందల్లా ప్రగతి భవన్ లో కూర్చొని పాలన కొనసాగిస్తూ పోలీసుల రక్షణ లేకుండా కేసీఆర్, కేటీఆర్ ఇంట్లో నుంచి బయటకు వెళ్లే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ చైర్మన్ తిరుపతి యాదవ్, నాయకులు గుగులోత్ రాజు నాయక్, గజ్జెల మల్లేష్, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, మాచర్ల రాంబాబు, అరెగంటి, బీఎస్పీ రీజియన్ సెక్రటరీ కన్నం సునిల్, వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్, శనిగరపు రాజు, బొట్ల కార్తిక్, వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి మాదారపు రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

ముదిరాజుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్‌లో బుధవారం చేపపిల్లల విడుదల చేసి, అనంతరం ముదిరాజులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ముదిరాజుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 12.56 లక్షల చేప పిల్లలను యేటా విడుదల చేయడం జరుగుతుందన్నారు. బుధవారం 36వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. ఉచిత చేప పిల్లలనే కాకుండా వాటిని పట్టేందుకు వలలు ఇతర రాత్ర సామాగ్రి అందిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుంది అన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మృతిచెందితే ప్రభుత్వం రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోనే ముదిరాజులు ముందుండాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ వారికి అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నారన్నారు.

ఈకార్యక్రమంలో ముదిరాజుల అధ్యక్షులు సురుగురు శ్రీని వాస్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పిట్టల సత్యనారాయణ, టిఆర్‌ఎస్ మండలాధ్య క్షులు సర్పంచ్ మునిగేల రాజు, కర్ర సోమిరెడ్డి, మునిగల శోభ,ఎంపీటీసీలు రొండి రాజు, బొడ్డు శోభ సోమయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాద కుమార్, లాల్ మొహమ్మద్, మత్స్యశాఖ డీఈ విజయలక్ష్మి, ముదిరాజులు అశోక్, సదానందం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

11న దేశవ్యాప్త ఆందోళనలను జయప్రదం చేయండి

- **వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ.ప్రసాద్**



నవతెలంగాణ-హన్మకొండ

అక్టోబర్ 11న గ్రామీణ ఉపాధి హామీ చట్టం కాపాడుకుందామనే నినాదంతో దేశవ్యాప్తంగా మండల కేంద్రాల్లో జరుగుతున్న ఆందోళనలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలకు పాల్పడుతూ దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 15 కోట్ల కుటుంబాలలోని జాబ్ కార్డుదారులకు నగదు రహిత చెల్లింపులు పేరుతో కూలీల బ్యాంకు ఖాతాలు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పని జాబ్ కార్డు లను యాప్ ద్వారా అనుసంధానం చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చిందని ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకున్నది ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమేనన్నారు. బ్యాంక్ అకౌంటు లేని ఆదివాసీ గిరిజన ప్రాంతాలు, గ్రామీణ రిమోట్ ప్రాంతాలులో ఉన్న పేదలు బ్యాంకులు అందుబాటులో లేకపోవడం వలన ఉపాధి జాబ్ కార్డు ఉన్నా కూడ పనికి దూరం అయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు . పనిచేసిన కూలీలకు బ్యాంక్ ఎకౌంటు లేకపోవడం వలన వేతనాలు కేంద్ర ప్రభుత్వం వేయడం లేదు. గత సంవత్సరం చేసిన పనికి నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించలేదు. ఉపాధి పనికి వెళ్లిన ప్రభుత్వం డబ్బులు ఇవ్వదు అనే అభద్రతాభావం లోకి పేదలు వెళ్లారని కూలీలే తమంతట తాము ఉపాధి పనికి దూరమయ్యేటట్లుగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఇది జాబ్ కార్డు కలిగిన పేదలందరికీ ప్రభుత్వమే పని చూపించాలని అన్నారు. గత సంవత్సరం 93 వేల కోట్లున్న బడ్జెట్ ను 63వేల కోట్ల రూపాయలకు కుదించిందని రాష్ట్ర ప్రభుత్వం క్యూబిక్ మీటర్ల కొలతల ఆధారంగా వేతనాలు చెల్లింపు చర్యలకు పూనుకున్నదని ఫలితంగా అడిగిన వారందరికీ పనిని ప్రభుత్వం చూపలేకపోతున్నదని రోజు మొత్తం పనిచేసిన వేతనాల్లో భారీ కోత విధిస్తున్నదని అన్నారు.

చట్టం ప్రకారం రోజు కూలి 272రూపాయలు చెల్లించాల్సి ఉండగా రాష్ట్రంలో 120 రూపాయలకు మించి కూలి చెల్లించడం లేదని చాలా గ్రామాలలో 60 రూపాయల లోపల వేతనం పడుతున్నది. చేసిన పనికి వారం రోజుల్లో వేతనాలు చెల్లించాలని నిబంధన ఎక్కడ అమలు కావడం లేదు .కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదు. కొత్తగా పేర్లను చేర్చడం లేదు. వికలాంగులు, వితంతువులు, ఎస్సీ, ఎస్టి తరగతులకు ప్రత్యేక పనులు పెట్టాలని చట్టం సూచించిన డైరెక్షన్ ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ఎస్సీ , ఎస్టీల బీడు భూముల లెవలింగు, కాలవల నిర్మాణం, చౌడు భూములకు ఒండ్రు మట్టి తోలకం లేదని అన్నారు. పై డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, అంబాల స్వరూప, చిలకా రాఘవులు, వేలు రజిత, పద్మ ,భాగ్య, లత తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సభను విజయవంతం చేయాలి

- **ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపు**



నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 6న హనుమకొండ కుడా గ్రౌండ్స్‌లో నిర్వహించే బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 50వేల మందితో ఏర్పాటు చేస్తున్న మంత్రి కేటీఆర్ భారీ బహిరంగ సభకు ప్రతి డివిజన్ నుండి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుమారు రూ.900 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలి

- **సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి సంపత్**



నవతెలంగాణ-హన్మకొండ

నూతన ఆహార భద్రత కార్డులను వెంటనే మంజూరు చేయాలని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. బుధవారం రాంనగర్, సీపీఎం జిల్లా కార్యాలయంలో సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందని మండిపడ్డారు. గహలక్ష్మీ పథకం కు అర్హతగా రేషన్‌కార్డు పెట్టడం వల్ల చాలా మంది అర్హులు అర్హత కోల్పోయరన్నారు. అలాగే కొత్తగా పెళ్లిళ్లు అయిన వారు వారి కుటుంబం రేషన్ కార్డు నుంచి వారి పేర్లను తొలగించుకొని కొత్త కార్డు అప్లికేషన్ కొరకు దరఖాస్తు చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. మహిళ సంఘం గ్రూప్ లో ఉండాలన్న, డబుల్ బెడ్ రూమ్‌కు, ఆరోగ్య శ్రీ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి చేయడం తో అర్హులందరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తున్న క్రమంలో వెంటనే నూతన రేషన్ కార్డు దరఖాస్తులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మట్టెవాడ

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్నా అనేక గ్రామాల్లో, పట్టణాల్లో కులం పేరుతో వివక్ష ఇంకా అనేక రూపల్లో కొనసాగుతుందని కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి వరంగల్ అధ్యక్షులు ఆరూరి కుమార్ అన్నారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రంగశాయి పేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్టిఏ ఆఫీస్ జంక్షన్‌లో జెండా ఆవిష్కరణ చేసిన ఆయన ప్రజలకి పండ్లు పంపిణి చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ కులం పేరుతో వివక్ష అనేక రూపల్లో కొనసాగుతుందని అన్నారు. దళితులపై ఆధిపత్యం కోసం దాడులు, కుళంతార వివాహం చేసుకున్న దళితులని హత్యాగావించడం, సామజికంగా ఆత్మగౌరవం దెబ్బతినెలా కించపరచడం మొదలగు రూపాలను పేర్కొన్నారు. ఈ వివక్షతను రూపుమాపెందుకు వివక్షత రూపాలకి వ్యతిరేకంగా కేవీపీఎస్ నాయకులు, కార్యకర్తలు అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలని చైతన్యం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామాల్లో సర్వేలు నిర్వహించి, సైకిల్ యాత్రలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి దళిత, గిరిజన సాధికారత కొరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం జీఓ నెంబర్ 342 దళితులకి 101 యూనిట్ల ఉచిత కరెంట్, జీ ఓ నెంబర్ 1235 దళితులకి రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం, జీఓ నెంబర్ 12 ప్రకారం కుల, మతాంతర వివాహాలు చేసుకున్న జంటలకి ఆర్థిక సహాయం ప్రభుత్వం రూ.2.5 లక్షలు ఇచ్చేవిధంగా ఫలితాలు సాధించిందని తెలిపారు. కానీ ఈ ఫలితాలు అందించడంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్య ఈ విధానగానే కొనసాగితే దళిత, గిరిజనులను పెద్దత్తున ఏకం చేసి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగశాయి పేట ఏరియా కమిటీ సహాయ కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు ఇనుముల ఎలీషా, సోషల్ మీడియా ఇంచార్జ్ జన్ను ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలయేసు ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్



నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రధాన మంత్రి పిలుపు మేరకు బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆధ్వర్యంలో ధర్మగడ్డ తండా నుంచి గంగాపురం వరకు స్వచ్ఛ సర్వేక్షన్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రోడ్డు పొడవున పోసిన నాలభై ట్రిపుల మట్టిని చదును చేశారు. గ్రామ ప్రజలు బాలయేసు యాజమాన్యం విద్యార్థుల సేవను కొనియాడరు. ఈ కార్యక్రమంలో గంగాపురం గ్రామ సర్పంచ్ దార సైదులు, పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు, ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, మహేష్, కృష్ణ, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

బాలయేసులో జీ-20 సమ్మిట్



నవతెలంగాణ-దేవరుప్పుల

ప్రధాన మంత్రి పిలుపు మేరకు బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జీ-20 సమ్మిట్‌లో జరిగిన విషయాలను విద్యార్థుల అందరికీ అవగాహన కలిగేలా బుధవారం నిర్వహించారు. అదేవిధంగా ప్రధాన మంత్రి తొమ్మిది సంవత్సరాల పాలన, సంస్కరణలపై పదవ తరగతి విద్యార్థిని జాన్సీ బాయ్ చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, మహేష్, కృష్ణ, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి

- ప్రజలను మోసం చేసేందుకే కాంగ్రెస్ హామీలు
- తెలంగాణలోనే పండుగలకు గుర్తింపు
- రాష్ట్రంలో కోటి మంది మహిళలకు బతుకమ్మ చీరలు
- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-పాలకుర్తి



అభివృద్ధి ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వానికి సంక్షేమ ఫలాలు అందుకుంటున్న ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ చీరలతో పాటు అర్హులైన లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణలో పండుగలకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ ముందు వరసలో ఉందని తెలిపారు. బతుకమ్మ పండుగతో పాటు రంజాన్, క్రిస్టమస్ పండుగలకు ప్రభుత్వం చీరలతో పాటు దుస్తులను అందిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలను అమలు చేయకుండానే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి వస్తుందని ఆరోపించారు. మోసాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తే ప్రతి ఘటించాలని బిఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తుందని తెలిపారు. కోతుల బెడదతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంట పొలాలను కోతులు నాశనం చేస్తున్నాయని, కోతుల నివారణకు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుస్తామని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పూస్కూరి శ్రీనివాసరావు, డిఆర్డిఓ ఇన్చార్జి పిడి వసంత, డిపిఓ రంగాచారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, కొడకండ్ల, పాలకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబు, ఆర్ఐ రాకేష్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



రాజకీయ శిక్షణ తరగతులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రైతు సంఘం జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదంపై డోర్ టు డోర్, షాప్ టు షాప్ విరాళాలను జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, ఉపాధ్యక్షులు కార్యదర్శి మాచర్ల సారయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న బుధవారం విరాళాలు సేకరించారు. ఈ శిక్షణా తరగతులు పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 7, 8 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు భాగ్య శ్రీలత, కనికరి రాజు అధ్యక్షత వహించగా రాపర్తి సోమయ్య మాచర్ల సారయ్య చిట్యాల సోమన్న మాట్లాడుతూ అఖిల భారత కిసాన్ సభ 1936 సంవత్సరంలో ఏర్పడిందని, సభకు అనుబంధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతు సంఘం పనిచేస్తుందని ఈ తరుణంలో జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన కార్యకర్తలను గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజులపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలు స్వతంత్ర ఉద్యమానికి పుచ్చుకునే బిజెపి రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పెద్ద ఎత్తున 13 నెలలపాటు ఉద్యమాలు నిర్వహించి పార్లమెంట్ సాక్షిగా మోడీ క్షమాపణ చెప్పి నల్ల చట్టాలను రద్దు చేసేంత వరకు ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈశిక్షణా తరగతులలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకునే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నక్క రవి, బెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని హోదా మరిచి మాట్లాడడం సిగ్గుచేటు

- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-జనగామ

దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన హోదాను మరిచి దిగజారి మాట్లాడడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విమర్శించారు. బుధవారం పట్టణ సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ నిజామాబాద్ బహిరంగ సభలో ప్రధాని అనే విషయం మరిచి రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అగౌరవ పరిచేవిదంగా మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి కాన్ఫిడెన్సియల్ విషయాలు పబ్లిక్‌గా మాట్లాడటం దిగుత్సాకరం అన్నారు. కేటిఆర్ ముఖ్యమంత్రి కావాలంటే సిఎల్పీ నేతలు ఎన్నుకోవాలి కానీ దేశ ప్రధానికి ఏం సంబంధం అన్నారు. మోడీకి సిగ్గు శరం ఉంటే విభజన హామీలు ఎందుకు అమలు చేయట్లే, ఎందుకు తొక్కిపెట్టారని విమర్శించారు. తెలంగాణకు 9 సంలో నువ్వు చేసిన మేలు ఏంటి...? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయం స్థాపించడానికి పదేళ్లు పడుతుందా..? అని అన్నారు. ఈ సమావేశంలో జనగామ జెడ్పీ చైర్మన్ భాగాల సంపత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-పెద్దవంగర

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. వ్యవసాయ, ప్రాథమిక విద్యా, వైద్య, ఆరోగ్యం, గ్రామీణ నీటి సరఫరా విభాగం, మిషన్ భగీరథ, రెవెన్యూ, పౌరసరఫరాలు, రోడ్లు, భవనాలు, విద్యుత్, ఈజీఎస్, శిశు సంక్షేమం, అటవీ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీరాజ్ తదితర శాఖలపై అధికారులు నివేధికలు అందజేశారు. గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్ రావు గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు సభలో లేవనెత్తారు. దీనిపై స్పందించిన విద్యుత్ అధికారులు త్వరలోనే సమస్య పరిష్కారిస్తామని చెప్పారు. అనంతరం ఎంపీపీ ఈదురు రాజేశ్వరిమాట్లాడుతూ అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్తూ ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి, జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఎం నరేంద్ర కుమార్, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, రవీందర్ నాయక్, ఎర్ర సబిత, బానోత్ విజయ, అనురాధ, సర్పంచులు జగ్గా నాయక్, గాజుల శోభ, కేతిరెడ్డి దీపిక, ధరావత్ రాజేందర్ నాయక్, పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి ఓ వరం

- మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఓ వరమని రాష్ట్ర తొలిఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో 55 మంది లబ్ధిదా రులకు 55లక్షల రూపాయల పైగా విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ దేశంలోనే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తున్న తీరును దేశమంతా హర్షిస్తున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్షయ పాత్రలా వ్యవహరిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. అనంతరం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో వాసం రామ్మూర్తి,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఆకుల కుమార్, మండల అధ్య క్షుడు మాచర్ల గణేష్, మహిళా నాయకులు పావని, కవిత, మారేపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్‌లు ఇచ్చిన తర్వాతే బదిలీలు చేపట్టాలి

- డీటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-జఫర్‌గడ్



ప్రభుత్వం ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చిన అనంతరమే బదిలీల ప్రక్రియను చేపట్టాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, జ్వాల ఎడిటోరియల్ సభ్యురాలు గుంటి కళావతి డిమాండ్ చేశారు. డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు ఈ నెలలో మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగనున్న నేపథ్యంలో డీటీఎఫ్ జనగాం జిల్లా బాధ్యులు మండలంలో పలు పాఠశాలల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఉప్పుగల్ ఉన్నత పాఠశాలలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం కళావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉపాధ్యాయ విద్యా వ్యతిరేక విధానాల వలన ఇటు ఉపాధ్యాయులు, అటు విద్యార్థులు ఇక్కట్ల పాలవుతున్నారని ఆమె తెలిపారు. మల్టిజోన్-2లో నిలిచిపోయిన ప్రమోషన్‌ల ప్రక్రియను తిరిగి ప్రారంభమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రమొషన్‌లు ఇచ్చిన తర్వాతనే బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అన్ని వర్గాల ప్రజలు ఏ విధంగా అయితే కలిసికట్టుగా ఉండి పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నారో, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయులందరూ కలసి కట్టుగా పోరాటాలు చేసినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని ఆమె వివరించారు.ఐఆర్ శాతం పెంచాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షరీఫ్, జిల్లా కార్యదర్శి దూడయ్య, సురేష్, వేణు గోపాల్, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయండి

- జీఎంపీఎస్ ఇనుగుర్తి మండల అధ్యక్షులు చిన్నాల కట్టయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి

అక్టోబర్ 5వ తేదీన కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం స్థానిక మండల కేంద్రంలో జిఎంపిఎస్ మండల అధ్యక్షులు చిన్నాల కట్టయ్య యాదవ్ అన్నారు. ముఖ్య కార్యకర్తల పలు గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులతో బుధవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక మండల కేంద్రంలో గొర్రెల పంపిన విషయంలో ఎమ్మెల్యే జోక్యం లేకుండా డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెల పంపిణీ చేయాలని, రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేయాలన్నారు. యాదవ సోదరులు కలెక్టరేట్ ధర్నాకు భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. రెండో విడత గొర్రెల పంపిణీ కోసం మహబూబాబాద్ జిల్లాలో 4,000 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరికి 43,750 రూపాయలు చొప్పున డీడీలు తీశారని, బంగారం కుదువబెట్టి అప్పులు తెచ్చి డీడీలు కట్టారని, గొర్ల పంపిణీ చేయడంలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్ల వారు గొర్రెలు వస్తాయో రావు అని ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, జిఎంపిఎస్ మండల నాయకులు, కుల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఆదివాసీ హక్కుల రక్షణకు కృషి చేయాలి

- నూతన మండలాధ్యక్షుడుకి సన్మానం

నవతెలంగాణ-గూడూరు

ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు ఆదివాసీ హక్కుల రక్షణకై కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్‌కు మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం రేగ పాపయ్య అధ్యక్షతన జరిగిన గూడూరు మండల తుడుం దెబ్బ అధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిదులుగా పాల్గొన్న మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, ముయ్యబోయిన వెంకన్న మాట్లాడారు. గ్రామ స్థాయిలో సమస్యలపై పోరాటం చేస్తున్న కిరణ్‌ను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం మండలాధ్యక్షునిగా అవకాశం కల్పించడం సంతోషంగా ఉందని, ఇంతకు ముందులా ఆదివాసీ హక్కుల రక్షణకు పోరాటం చేసి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు రేగ వెంకన్న, లింగాల సునీల్, వాసం రజిత, లింగాల రోహిణి మహిళ సంఘ నాయకులు రేగ అనసూర్య, సుజాత, స్వరూప, యాకమ్మ, శారద, యూత్ నాయకులు రేగ నరేష్, రేగ శ్రీను, కోరం రాజేష్, ప్రేమ్ కుమార్, శ్రీను, లతీఫ్, సీతారాం, సుదర్శన్, వాసం సారంగ పాణి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌ను ఓడిస్తాం

- మాజీ జేసీ నాయకులు లూనావత్ నెహ్రూ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

నిరుద్యోగులను మోసం చేసి గద్దెనెక్కిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ మాజీ జేఏసీ నాయకులు బిజెపి నేత డాక్టర్ లూనావత్ నెహ్రు నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 15 రోజులుగా డోర్నకల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల తిరుగుతూ మరిపెడ మండలానికి రావడం జరిగిందన్నారు. దేశ ప్రధాని తెలంగాణ ప్రాంతానికి ట్రైబల్ యూనివర్సిటీ, నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డును ఏర్పాటు చేసినందుకుగాను కృతజ్ఞతగా మరిపెడలో ర్యాలీ నిర్వహించామని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, నాలాంటి తెలంగాణ ఉద్యమకారుడికి ఉస్మానియా యూనివర్సిటీ యుద్ధ వీరుడుగా నాకు టికెట్టు ఇస్తే ఖచ్చితంగా బిఆర్ఎస్‌ను ఓడించి డోర్నకల్ గడ్డమీద బీజేపీ జెండాను ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్య కాంతమ్మ, అర్బన్ అధ్యక్షులు లింగన్న, రూరల్ మండల అధ్యక్షుడు రమేష్, సుధాకర్ నాయక్, హుస్సేన్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.



ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండాపురం మాజీ సర్పంచ్ మంగ వెంకటమ్మ శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి, మంగ అంజమ్మ, కత్తుల కొమురయ్య, పెద్దతండ కె గ్రామానికి చెందిన ధారావత్ వస్రు నాయక్, బానోతు హరియా నాయక్, బాదావత్ శరీరాం నాయక్, శ్రీను, లావుడియా రందన్ నాయక్, లావుడియా బిచ్చు నాయక్, జోగ్య, బిక్కోజీలలతో పాటు 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులకు ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రతి ఒక్కరికి భరోసానిస్తుందని అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామిగౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షులు భైకాని ఐలేష్ యాదవ్, కొండాపురం, పెద్దతండ కె గ్రామాల అధ్యక్షులు లావుడ్యా బాలోజీ, మంగ అంజయ్య, మాజీ ఎంపీపీ గడ్డం యాకసోమయ్య, బానోత్ రమేష్ నాయక్, యువజన నాయకులు సోమ శ్రీకాంత్, గడ్డం బాబు,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

2వ రోజు ఉద్యమకారుల రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-బయ్యారం



మండల మలి దశ తెలంగాణ ఉద్యమ కారుల 3 రోజుల రిలే నిరాహర దీక్షలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో రెండవ రోజు రిలే నిరాహర దీక్ష బుధవారం రెంటాల బుచ్చిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉద్యమ నాయకులు రెంటాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాల కోసం 2001 నుండి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం పని చేసిన ఉద్యమ కారులను ఆదుకోవాలని వారికి ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమ కారులని ఆదుకోవాలని ఉద్యమ కారూలకి 25 వేల పెన్షన్, ఉద్యమ కారుల పిల్లలకు ఉచిత విద్య వైద్యం అందిచాలని, భూమి లేని నిరుపేదలకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు 5లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు ఉద్యమ కారులకు అందించాలని, చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కాలిపించాలని కోరుతూ చేపట్టిన నిరాహర దీక్షలకు అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు మద్దతు తెలుపాలని కోరారు. ఈ రిలే నిరాహార దీక్షలకు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి గౌడ్, మండల ఉపాధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు వన్నం రామారావు,అడిదెల వీరబద్రం,నాయిని శ్రీనివాస్ రెడ్డి, బానోత్ మోహన్ జీ, కాసం ఉప్పల్ రెడ్డి, వెంకటయ్య, శరబందు, రామానాధం, లింగయ్య, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-బయ్యారం

రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లక్కింపురి కేరి ఘటనకు భాద్యుల పై చట్ట పరరంగా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడాన్ని నిరసిస్తూ లఖింపూర్ కేరి ఘటనలో అమరులైన వారిని స్మరిస్తు బుధవారం మండలంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు రామగిరి భిక్షం, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మండా రాజన్న, నాయకులు నంబూరి మధు, భారత కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఎస్.కె. మదార్, కార్యదర్శి బిల్లకంటి సూర్యం, సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఊకే పద్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు, రైతు కూలి సంఘాల, కార్మిక సంఘాల నాయకులు రామచంద్రుల మురళి, వల్లాల వెంకన్న, కూనూరి యుగందర్, మోహన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన అంగన్వాడి టీచర్లు

- పోరాటాలకు మరింత ఉత్సాహం, అక్రమ అరెస్టుల ఖండన
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మండలంలోని కంబాలపల్లి సెక్టార్ అంగన్వాడీలు బిఆర్టీయు నుండి సీఐటీయూలో బుధవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి సాదరంగా సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల నిరవధిక సమ్మెతో పోరాటాలు ఉవ్వెత్తున జరుగుతున్న సందర్భంలో మండలంలోని అంగన్వాడీల చేరిక మరింత ఉత్సాహానిస్తుందని, పోరాడే శక్తిని పెంచిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ వెళ్తున్న అంగన్వాడీలను, సీఐటీయూ నాయకులను జిల్లాలో వివిధ మండలాల్లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. రానున్న రోజుల్లో అంగన్వాడీ హక్కుల పరిరక్షణకై, కోరికల సాధనకై కృషి చేయాలని కోరారు. సీఐటీయూలో చేరిన వారిలో సూదనపు స్వరూప, గునిగంటి భాగ్యమ్మ, సోలం సీతారావమ్మ, భానోత్ స్వరూప, తాటి రజిత, బిల్లిపాటి ప్రమీల, సోలం కళావతి, కొప్పుల సుహాసిని, మాళోత్ సునీత, ముత్యాల రాజ్యలక్ష్మి, బాదావత్ నీలిమ, ధరావత్ పద్మ, భానోత్ వినోద, కునుమూడి స్వరూప, భూక్య శిరీష, మునిగే లక్ష్మి తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
గురువారం అక్టోబర్ 05, 2023 www.navatelangana.com

జీపీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మహబూబాబాద్



మండలంలోని రెడ్యాల గ్రామ శివారు సికింద్రాబాద్ తండా గ్రామ పంచాయతీ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేఎస్ఎన్ రెడ్డి మహబూబ్ పాషా జెడ్పీటీసీ ప్రియాంక, సర్పంచ్ రంగనాయకమ్మ వెంకన్న పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో నూతన తపాల కార్యాలయం ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగనాయకమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఏఎంఓ అజాద్ చంద్రశేఖర్

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ గూడూరు పాఠశాలను అకాడమీక్ మానిటరింగ్ ఆఫీసర్ అజాద్ చంద్రశేఖర్ బుధవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ప్రతిరోజు పీరియడ్ ప్లాన్స్‌కు అనుగుణంగా 45 నిమిషాల విద్యాబోధన 45 నిమిషాల వర్క్ బుక్‌ను ప్రతిరోజు విద్యార్థుల చేయించాలని, వెనుకబడిన విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఐదు రోజుల బోధన, ఆరవ రోజు మూల్యాంకనాన్ని తప్పనిసరిగా రికార్డ్ చేయాలని, విద్యార్థులకు సులువుగా విద్యను అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని సూచించారు. తనిఖీ సమయంలో ప్రధానోపాధ్యాయులు రాముడు పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, జయశ్రీ, యశోద, షైనబీ, కొండమ్మలు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు భారీగా తరలిన అంగన్వాడీలు

- సీఐటీయూ నాయకుల అక్రమ అరెస్ట్

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ, ఏఐటీయూసీ జేఏసీ ఆధ్వర్యంలో గత 24 రోజులుగా సాగుతున్న సమ్మెలో భాగంగా బుధవారం అంగన్వాడీలు చలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అంగన్వాడి టీచర్ అండ్ వెల్ఫేర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ ఆధ్వర్యంలో మరిపెడ ప్రాజెక్టు నుండి అంగన్వాడీలు హైదరాబాద్ వెళ్ళనీయకుండా పోలీసులు అడ్డుకోవాలని ప్రయత్నం చేసిన వారి ప్రయత్నాలు చేసినా అందరినీ ఆపలేకపోయారు. అంగన్వాడి మహిళలు చాకచక్యంగా వారికి దొరకకుండా విడివిడిగా వెళ్లి హైదరాబాద్ సుందరయ్య పార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు భారీ స్థాయిలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సమ్మెకు నాయకత్వం వహిస్తున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు రమాదేవి, అంగన్వాడీలను మరిపెడ పోలీసులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేశారు. మధ్యాహ్నం వరకు స్టేషన్‌లోనే నిర్బంధించారు. కేసులు, నిర్బంధాలు సృష్టించిన అంగన్వాడి ఉద్యమాన్ని ఎవరు ఆపలేరని ఇప్పటికైనా ప్రభుత్వాలు దిగివచ్చి అంగన్వాడీలను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌కు తరలిన వారిలో మండల అధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, నాయకురాలు రాములక్క, పుష్ప, స్వరూప, ఉమా, కనకమ్మ, స్వర్ణ, రేణుక, మంగమ్మ, రమ, కవిత, నీలమ్మ అంగన్వాడీలకు నాయకత్వం వహించగా వంద లాదిమంది పాల్గొన్నారు.





గార్ల : కార్మికుల సమ్మె హక్కులను సీఎం కేసీఆర్ కాలరాస్తూ అంగన్వాడీలను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయించడం అప్రజాస్వామ్యకం అని సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఎస్సై బానోత్ వెంకన్న అధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషనులో నిర్బంధించారు. అరెస్ట్ అయి పోలీసు స్టేషనులో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలను పరామర్శించి శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి ముందస్తుగా నోటీస్ అందించి 33 రోజుల నుండి సమ్మె చేస్తున్న పట్టించుకో కపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలుస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం మొద్దునిద్రవీడి సమ్మె డిమాండ్‌ల పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల అందోళనలపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ నిర్బంధ కొనసాగించిన చంద్రబాబు ప్రభుత్వానికి పట్టిన గతే తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు బి.కృష్ణ కుమారి, వి.సుజాత, జి.సరితా, రోజారాణి, కోటమ్మ, భారతీ, రుక్మమ్మ, అయాలు ఉన్నారు.

తెలంగాణలో పండుగలకు ప్రాధాన్యత

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకనే సీఎం కేసీఆర్ నాయకత్వంలో పండుగలకు ప్రాధాన్యత లభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజల పండుగలను ప్రభుత్వమే చేసే కొత్త సంప్రదాయాన్ని తెలంగాణ రాష్ట్రం వచ్చాక మొదలు పెట్టారని, బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని, రాష్ట్రంలో కోటికి పైగా మందికి బతుకమ్మ చీరలు అందుతున్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్‌ని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు, చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో క్రీడా సామాగ్రి, బతుకమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇల్లందు శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత పల్లెల రూపురేఖలు మారాయన్నారు. ప్రతీ సంవత్సరం దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగల సమయంలోను వారికి కానుకలు అందజేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాత గణేష్, సోసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, రైతు బంధు మండల సమన్వయ సమితి అధ్యక్షులు రేఖ ఉప్పలయ్య, జిల్లా రైతుబంధు కమిటీ సభ్యులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, సర్పంచులు జగన్, లక్ష్మణరావు, మండల నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్, తహసిల్దార్ భగవాన్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ ప్రారంభం

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు కానుకగా ఇస్తున్న బతుకమ్మ చీరలను, తెలంగాణ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్‌ను బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్నారాణి, వైస్ చైర్మన్ ఫరీద్, డిఇ ఉపేందర్, కౌన్సిలర్ చిట్యాల జనార్దన్, గోగుల రాజు, కర్పూర పద్మ దండబోయిన వెంకన్న, విజయమ్మ మారినేని రఘు, భువనగిరి గంగాధర్, శివకుమార్, మహేందర్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

వెంకట నర్సు ఆశయాలను కొనసాగిస్తాం

నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ సీనియర్ నాయకులు దబ్బా వెంకటనర్సు సంతాప సభను బుధవారం గంధంపల్లిలో గ్రామ కమిటీ కార్యదర్శి కందగట్ల రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారు ఐలయ్య, బయ్యారం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా నాయకులు జి. సక్రులు మాట్లాడుతూ వెంకటనర్సు అత్యంత వెనుకబడిన ఆదివాసీ కుటుంబంలో జన్మించాడని, చిన్నతనము నుండే ఈ ప్రాంతంలో జరుగుతున్న దోపిడి అణిచి వేతను చూసి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజకీయాలకు ఆకర్షితుడై జీతగాళ్ళ సంఘంలో సభ్యుడుగా చేరి దొరన్న నాయకత్వంలో జీతగాండ్ల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశాడని కొనియాడారు. ఆయన లక్ష సాధన కోసం మనమందరం పనిచేసినప్పుడు మాత్రమే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. ఈ సంతాపసభలో జిల్లా నాయకులు, మాజీ జెడ్పిటిసి పూనేం భిక్షం, తోకల వెంకన్న, రామచంద్ర మురళి, చందు వీరన్న, నారాయణ, పుణేష్, సీతారాములు, వీరస్వామి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ఎక్కడ అడ్డుకోలేదు : ఉప సర్పంచ్

నవతెలంగాణ-నర్సింహులపేట

గ్రామ అభివృద్ధిని ఎక్కడ అడ్డుకోవడం లేదని నర్సింహులపేట ఉప సర్పంచ్ కర్ల నాగన్న అన్నారు. బుధవారం మండలంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆవరణలో ఆయన మాట్లాడారు. ఎస్సీ హాస్టల్లో వెళ్లే మార్గంలో మోరీలు వేయకపోవడంతో సంతకం పెట్టలేదని ఆయన తెలిపారు. ఒక లక్షకు మాత్రమే సంతకం పెట్టలేదని, పనిచేసిన తరువాత సంతకం పెడతానని అధికారుల ముందే చెప్పానని అన్నారు. ఏ ఒక్క చెక్కుకు ఆటంకం కలగలేదని, ఒక కంప్లైంట్ కూడా లేదని ఆయన అన్నారు. గ్రామ శివారులోని గంగయ్య కుంట పల్లె ప్రకృతి వనంలో నీటిలో మునుగుతుందని చెప్పిన సర్పంచ్ వినలేదని, ఎంబి రికార్డును అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్, గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొండ్రెడ్డి ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు మదార్, అలవాల నవీన్ తదితరులు ఉన్నారు.

300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి

- కేవీపీఎస్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యనమల కిరణ్ కుమార్, దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లాలో మరిపెడ బంగ్లా డోర్నకల్ గుమ్ములూరు గుండ్లకుంటలో కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల కోసం ఉచిత విద్యుత్ ఇవ్వాలని జీవో నెంబర్ 342 సవరించి ప్రతి కుటుంబానికి 300 ఉచిత యూనిట్ల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కందునూరి జానీ, సూర్యపు రాజు, మచ్చ వెంకన్న, పుష్పరాజు, దైద సురేంద్రనాథ్, బేతమల్ల విజయలక్ష్మి, కొమ్ము శ్రీను, కెవిపిఎస్ గ్రామ, వార్డు స్థాయి బాధ్యులు పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడికి యత్నం - కేసు నమోదు

నవతెలంగాణ-మహబూబాబాద్

డోర్నకల్ మండల కేంద్రంలో ఎస్సీ బాలికపై లైంగిక దాడికి ప్రయత్నించిన ఘటన పై బాలిక బుధవారం డోర్నకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిందితుని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత డిమాండ్ చేశారు. వివరాలు డోర్నకల్ మండల కేంద్రానికి చెందిన బాలిక మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో తమ బంధువుల ఇంట్లో భోజనం చేసి తన గృహానికి వస్తుండగా మార్గ మధ్యలో దారికాసిన నిందితుడు చీకట్లో బాలికను చెట్లపొదల చాటుకు తీసుకెళ్లి నోరు మూసి లైంగిక దాడికి ప్రయత్నించగా బాలిక కేకలు వేయడంతో నిందితుడు పారిపోయాడని, బాలిక ఇంటికి వెళ్లి తన కుటుంబ సభ్యులకు విషయం తెలిపి గురువారం మధ్యాహ్నం డోర్నకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫోక్స కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బలక్ష్మి బొబ్బ వెంకటరెడ్డి ఆంగోతి వెంకన్న పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మంత్రి పరామర్శ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

మండలంలోని చికటాయపాలెం గ్రామంలో స్వర్గం రామ్మూర్తి కుమారుడు అఖిల్, వేల్పుగొండ రాములు మరణించగా వారి కుటుంబాలను మంత్రి దయాకర్ రావు బుధవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, సర్పంచ్ బూర్గుల సరోజన వెంకన్న, ఎంపీటీసీ వేల్పుగొండ అలివేలు సోమన్న, చిదురాల చంద్రయ్య, నాయినిగౌతమ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు తండ కిష్టయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ కిషోర్, చిదురాల కృష్ణమూర్తి, తండ రామస్వామి, గంపల శంకర్, ఎండి అబ్బాస్, అంబర్ ఖాన్ రాజబాబు, తండా అశోక్, వార్డు మెంబర్ వేల్పుగొండ మల్లయ్య, వార్డ్ మెంబర్ భూపతి వీరన్న, గజ్జి మనోహర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షులు వేల్పుగొండ రమేష్, బొలగాని వెంకన్న, సారయ్య, దస్తగిరి, రాంబాబు, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-గార్ల



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించి ఇంతవరకు అమలు చేయలేదని తక్షణమే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేళోత్ సాయి కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో దూరం ప్రాంతాల నుండి వస్తూ చదువుతున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతూ విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. జూనియర్ కళాశాలకు అనుసంధానంగా మండల కేంద్రంలో పోస్టు మ్యాట్రిక్ హాస్టల్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్,జి ల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, మండల నాయకులు నరసింహ, చరణ్ పాల్గొన్నారు.



ఏజెన్సీ ప్రాంత జీవోలను చట్టం చేయాలి

నవతెలంగాణ-గూడూరు

ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాలలోని 29 ప్రభుత్వ శాఖలలోని జీవోలను చట్టం చేసి భారత రాజ్యాంగ తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి రక్షణ కల్పించాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, ఉపాధ్యక్షులు పడిగే నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గూడూరు మండల కేంద్రంలోని తుడుందెబ్బ మండల అధ్యక్షులు లింగాల కిరణ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3తో పాటు ప్రభుత్వ 29శాఖలలోనీ జీవోలను చట్టం చేసి భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలోని ప్రతి ఆదివాసి గూడెంలో చైతన్య యాత్రలు నిర్వహించి చైతన్యం చేసి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. వీటితోపాటు గూడెం గూడెం తిరిగి ఆదివాసీల సమస్యలపై ఉద్యమానికి అన్ని వర్గాలను సిద్ధం చేస్తామని, 7వ తేదీ నుండి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి చైతన్య యాత్ర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆదివాసి హక్కులు చట్టాలు అమలుపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య, ఈసం మల్లికార్జున్, తాటి సునీల్, కొట్టెం వజ్జయ్య, కత్తుల నాగేష్, శ్రీను, సారయ్య, సురేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో విధులు నిర్వహించాలి

- సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి

నవతెలంగాణ-నెల్లికుదురు



విద్యుత్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి కన్స్యూమర్ సమస్యలు లేకుండా ముందుకు సాగాలని సిజిఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాల చారి అన్నారు. మండల కేంద్రంలోని నెల్లికుదురు సబ్‌స్టేషన్‌లో నెల్లికుదురు, మునగల వీడు, దంతాలపల్లి పరిధిలోని విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్స్యూమర్ ఏదైనా సమస్య మీద విద్యుత్ అధికారి వద్దకు వచ్చి సమస్య చెప్తే సమస్యకు పరిష్కారంగా ముందుకు సాగాలన్నారు. ఈ ప్రాంతంలో క్రింది స్థాయి అధికారులు కన్స్యూమర్ సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అందుకోసమేని ఫిర్యాదులు వచ్చాయని అన్నారు, ఇప్పటికైనా కింది స్థాయి అధికారులు పై స్థాయి అధికారుల దృష్టిలో సమస్యల నుంచి పరిష్కార దిశగా వెళ్లాలని అన్నారు. లేనట్లయితే విద్యుత్ అధికారులు ఇబ్బందులకు గురై అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ అధికారి ఆర్ చారి, చరణ్ దాస్, నరేందర్, ఎస్‌సి జే.నరేష్, డిఈ మధుసూదనా చారి, ఏడి పాపిరెడ్డి, ఎస్ఏవో సంతోష్, ఏఈ వెంకటేష్, ఏఈలు సింధు, భార్గవి, జోహార్ పాషా, సబ్ ఇంజనీర్ హరీష్, విద్యుత్ అధికారులు లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు హెల్పర్లు, సిబ్బంది, కన్స్యూమర్లు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

- తొర్రూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. నియోజకవర్గంలోని బుధవారం తొర్రూర్ మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం గుర్తురు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్బండకులాల, కులవృత్తుల అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నానని అన్నారు. గుర్తురు గ్రామంలో ఆకేర్ వాగుపై చెక్ డాం నిర్మాణం, గుర్తూరు ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి నిర్మాణ పనులు, గుర్తూరు గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసంఅనేక సంక్షేమ కార్యక్రమాలు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని, ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అని అన్నారు. సీఎం కేసీఆర్ రైతు బాంధవుడే కాదు అందరి బంధువు అని అందుకే రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిచిందని మన గ్రామాలు దేశానికి ఆదర్శంగా నిలిచి అనేక అవార్డులు సంపాదిస్తున్నాయని అన్నారు. ఒక గుర్తురు గ్రామానికి 72 కోట్లతో అభివృద్ధి పనులను అమలు చేస్తున్నామని, గుర్తూరు గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నానని ఇకనుంచి గుర్తూరు కూడా నా ఊరే అని ఈ గ్రామంలోని నా ఓటర్ కార్డు తీసుకుంటాను అని అన్నారు. మీరంతా నాకు అండగా నిలవాలి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని, మిమ్మల్ని ఆదుకునే బాధ్యత నాది అని గ్రామ ప్రజలకు తెలిపారు. హరిపిరాల గ్రామంలో పలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి యువతకు క్రీడా వస్తువులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి పాటుపడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచులు మోత్కూరి రవీంద్ర చారి, రావుల మమత జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావు, లింగాల వెంకట నారాయణ గౌడ్, ఎంపిటిసి మెరుగు మాధవి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదు

- ఏడవ రోజుకు చేరిన మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ-మహబూబాబాద్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని చర్చలు జరిపి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మె బుధవారం ఏడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఉపేందర్ రాజమౌళి మాట్లాడారు.వ ఎధ్యాహ్న భోజన కార్మికుల పై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు ఒంటరిగా లేరని రాష్ట్రంలోని కోటి మంది కార్మికులు కేంద్ర,రాష్ట్ర కార్మిక సంఘాల అండ ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలకు పోకుండా సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాణి, రాధిక, మౌనిక, యాకమ్మ, ప్రమీల, మరియా, సుజాత, రంగమ్మ, షాహిన్, సుగుణమ్మ, అరుణ, లలిత, పూలమ్మ, రాధమ్మ,పద్మ, రాజమ్మ పాల్గొన్నారు.





బయ్యారం : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న అన్నారు. బుధవారం స్థానిక వేజెళ్ళ సైదులు రావు భవనంలో మధ్యాహ్న భోజన ముఖ్య కార్యకర్తల సమావేశం కట్కూరి యశోద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వెంకన్న మాట్లాడుతూ సమ్మెలో మండలంలోని మిగతా అన్ని గ్రామాల కార్మికులు భాగస్వామ్యం కావాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వెన్ను మోహన్, బి. నాగమణి, కోటమ్మ, సుగుణ, సలీమా, పద్మ, విజయ, ఉపేంద్ర, లక్ష్మి పాల్గొన్నారు.

గార్ల : మధ్యాహ్న భోజన కార్మికులకు 2 వేల రూపాయల వేతనం పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించి ఇంతవరకు పెంచిన వేతనాన్ని అమలు చేయలేదని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ విమర్శించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో కార్మికులు కండ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పద్మ, సరిత, పూలమ్మ, బుజ్జి, రమా, రేణుక, ఉమా పాల్గొన్నారు.

కంప్యూటర్ ప్రొజెక్టర్ స్క్రీన్ అందజేత

- హెచ్ఎం ఎం.రవి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఎం.రవికి కంప్యూటర్, ప్రొజెక్టర్ స్క్రీన్‌ను బుధవారం అందజేసినట్లు అదే పాఠశాలలో చదువుకున్న విద్యార్థి ప్రస్తుత రిటైర్డ్ గైనకాలజిస్ట్ నిర్మలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుకొని ఎంబిబిఎస్ గైనకాలజిస్ట్ స్థాయిలో పదవీ విరమణ పొందినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థిని కూడా కష్టపడి ఇష్టంతో చదివి చదువుకున్న పాఠశాలకు పాఠాలు బోధించిన గురువులకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ బృందం నిర్మలాదేవిని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కక్కర్ల దయాకర్, ఉపాధ్యాయులు పరంకుశ చారి, భాస్కర్, వెంకట్ రెడ్డి, మధు, దర్గయ్య, రజినీకాంత్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ పార్లమెంటుకు హాథిరాం ఎంపిక

నవతెలంగాణ-గార్ల



రాష్ట్రంలో తొలిసారిగా అక్టోబర్ 8,9,10 తేదీలలో ఉస్మానియా యూనివ ర్సిటీ వేదికగా సిటిజన్ ఇండియా గ్రూపు అధ్వర్యంలో నిర్వహిస్తున్న సిటిజన్ యూత్ పార్లమెంట్‌కు మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు హాథిరాం నాయక్ ఎన్నికయ్యారు. ఈ సిటిజన్ యూత్ పార్లమెంట్‌లో దేశానికి సంబంధించిన అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం కల్పిస్తున్నారని హాథిరాం తెలిపారు. మహిళ బిల్లు ఆమోదం, కామన్ సివిల్ కోడ్, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అంశం ఆయా రాష్ట్రాల వారీగా నిర్వహించనున్న ఈ వేదికల ద్వారా దేశ వ్యాప్తంగా 543 మందిని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీలో నిర్వహించనున్న నేషనల్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తున్నారని చెప్పారు. దీనిలో తెలంగాణ నుండి 17మంది సభ్యులను ఎంపిక చేయనున్నారు. యూత్ పార్లమెంట్‌కు ఎంపికైన హాథిరాం నాయక్‌ను పలువురు అభినందించారు.

ఆరు గ్రామాల కాంగ్రెస్ కమిటీలు ఎన్నిక

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఆరు గ్రామాల కాంగ్రెస్ గ్రామ కమిటీలను ఎన్నిక చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన వేల్పుల మల్లయ్యకు, రాజుల కొత్తపల్లి దేగల వెంకన్నకు, పార్వతమ్మ గూడెం గ్రామానికి మట్టా యాకోబు రెడ్డి, వస్త్రం తండాకి గుగులోతు రమేష్, రావిరాల గ్రామానికి నలమాస బిక్షపతిలకు నియమించినట్లు తెలిపారు. వీరు గ్రామ స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సల్లు పూర్ణచందర్, ఎండి మౌలానా అజ్జు, వర్రె అశోక్, బెల్లు నర్సయ్య కిషన్ నాయక్ పాల్గొన్నారు.

తపాలా సేవలు వినియోగించుకోవాలి

- వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ నరసింహస్వామి

నవతెలంగాణ-నర్సింహులపేట

పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తపాలా శాఖ వరంగల్ డివిజన్ సూపరింటెండెంట్ నరసింహస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతన సబ్ పోస్ట్ ఆఫీస్‌ను గ్రామ సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, నరసింహస్వామిలు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహ స్వామి మాట్లాడుతూ తపాలా శాఖ అందించే సేవలను వినియోగించుకోవాలన్నారు. స్థానిక సర్పంచ్, మండల కేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ రావడం వలన మండల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌లకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్ల నాగన్న, తపాల శాఖ అధికారులు సుధాకర్, ఆలయ చైర్మన్ బొల్లం రమేష్ బాబు, ఎంపీఓ సోమ్లాల్, పశు వైద్యాధికారి డాక్టర్ సౌమ్య చందర్, ఏపీవో భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంఈఓగా రఘుపతి



నవతెలంగాణ-గణపురం

గణపురం ఇన్‌చార్జి ఎంఈఓగా రఘుపతి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సురేందర్ బదిలీపై పరకాలకు వెళ్లగా చిట్యాల విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న రఘుపతి గణపురం మండలానికి ఇన్‌చార్జిగా వచ్చారు. నూతనంగా వచ్చి బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖ అధికారిని ఉపాధ్యాయులు సన్మానించారు.

ఇంత నిర్లక్ష్యమా..?

శిశువును తుప్పలో పడేసిన వైనం..



నవతెలంగాణ-వెంకటాపురం

అప్పుడే జన్మించిన ఆడపిల్ల అమ్మ పొత్తిళ్ళల్లో ఆడుకోవాల్సిన శిశువును నిర్లక్ష్యంగా తుప్పల్లో పడేసి చేతులు దులుపుకున్న విషాద సంఘటన మండల పరిధి పాత్రపురం పంచాయతీలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై ఆర్ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. పత్రాపురం శివారులో అప్పుడే జన్మించిన ఆడ శిశువు ను గుర్తించిన గ్రామస్థులు స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. శిశువును పోలీసులు వెంకటాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు శిశువు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. దాంతో శిశువును ఎవరు వదిలి వెళ్లారో తెలుసుకునే పనిలో పోలీసులు ఉన్నారు. శిశువు తల్లిదండ్రుల వివరాలు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై అశోక్ తెలిపారు.

కేసీఆర్ క్రీడా కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులకు కేసీఆర్ క్రీడా కిట్లు, మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బతుకమ్మ చీరలను ముఖ్యమంత్రి కేసీఆర్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని క్రీడాకారుడు ప్రతిరోజు ఆటలు ఆడి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవి మధూకర్, పొనగంటి సుధర్మ మలహల్రావు, ఉపసర్పంచ్ ఎండీ రజియా, ఎమ్మార్వో సాయిని.సతీష్ కుమార్, ఎంపీడీవో లెక్కల అరుంధతి, నాయకులు మొగులూజు రవీందర్, అయిత రమేష్, పిన్నింటి మాధవరావు, కొత్త పద్మ వెంకన్న, మాజీ ఎంపీటీసీలు భైరగాని



సరిత తిరుపతి, ఆర్‌ఐ రహిమత్ పాష, పంచాయతీ కార్యదర్శి హేమంత్, డీలర్స్ నర్సింగరావు పాల్గొన్నారు.

చిట్యాల : ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా సీఎం కేసీఆర్ చీరలు అందిస్తున్నట్టు ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ సాగర్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథులుగా వారు పాల్గొని చీరలు పంపిణీ చేసి



మాట్లాడారు. ఆయా ప్రజల పండుగలకు ముఖ్యమంత్రి దుస్తులు అందిస్తూ వారిని గౌరవప్రదంగా చూస్తున్నారని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి రైతుబంధు మండల కోఆర్డినేటర్ మడికొండ రవిందర్ రావు, తహసీల్దార్ సుమన్, ఎంపీడీఓ రామయ్య, సర్పంచ్ పూర్ణచందర్‌రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, కోఆప్షన్ ఎండీ రాజ్ మహ్మద్, మార్కెట్ డైరెక్టర్ చిలుమాల వసంత, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : ఆడపడుచులకు ప్రభుత్వం కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామపంచాయతీలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, ఎంపీడీఓ నరసింహమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ సుంకరి సత్తయ్య అందజేశారు. మండలంలోని 15 గ్రామాల్లో మొత్తం 9,863 చీరలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్‌ఏ-I పరీక్షలు

- డీఈవో రామ్‌కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సంగ్రహణాత్మక మూల్యాంకనం- ఎస్ ఏ-1 నేటి నుండి 11 వరకు నిర్వహిస్తున్నట్లు డీఈఓ రామ్‌కుమార్, డీసీఈబీ కార్యదర్శి ఒంటేరు చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లాలో ఒకటి నుండి ఐదో తరగతి వరకు ప్రభుత్వ యాజమాన్య స్కూలు విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం నుండి 12245 ఉర్దూ మీడియం 32 విద్యార్థులు, ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు అన్ని యజమాన్యాల పాఠశాలల నుండి ఇంగ్లీష్ మీడియం- 17063 తెలుగు మీడియం -491 ఉర్దూ మీడియం- 18మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రివైజ్డ్ టైం టేబుల్ ప్రకారం పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. ఒకటి నుండి 5వ తరగతి వరకు ఆరు ఎనిమిది, పదితరగతలకు ఉదయం పూట, ఏడవ, తొమ్మిదో తరగతులకు మధ్యాహ్నం పరీక్షలు నిర్వహించాలని సూచించాఉరు. ఎలాంటి అవకతవకలు జరిగినా ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ప్రణయ్ ఇండస్ట్రీస్‌కు

కోల్ ఇండియా రీసెర్చ్ అవార్డు

- గణపురం వాసికి దక్కిన అరుదైన గౌరవం
- గతంలో పలు అవార్డులు పొందిన ఏవీఎల్ఎన్ రావు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన అట్లూరి వెంకట లక్ష్మీ నరసింహ రావుకు అరుదైన గౌరవం దక్కింది. వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో ప్రణయ్ ఇండస్ట్రీస్ నిర్వహిస్తున్న ఆయన గతంలో బెస్ట్ ఇండస్ట్రీస్ అవార్డుతో పాటు బెస్ట్ సిటిజన్ అవార్డులు పొందారు. తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈనెల 3న కోల్ రీసెర్చ్ విభాగంలో ఆన్లైన్ కోల్ గ్రేడ్ మానిటరింగ్ విభాగంలో దేశవ్యాప్తంగా ఏవిఎల్ఎన్ రావు మొదటి బహుమతి గెలుచుకున్నారు. మొదటి బహుమతిని కోల్ సెక్రెటరీ అమ్రిత్ లాల్ మీనా ఐఏఎస్, కోల్ ఇండియా చైర్మన్, ఎండి. పీఎం ప్రసాద్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.

ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు ఫెర్టిలైజర్ దుకాణాలను భూపాలపల్లి ఏడీ, మండల వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఫర్టిలైజర్ దుకాణాలలో ఉన్న నిలువలను పరిశీలించారు. నిబంధనలు అతిక్రమించిన డీలర్లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దుర్గా ప్రసాద్, ఫెర్టిలైజర్ దుకాణ డీలర్లు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ మార్కెటింగ్ డైరెక్టర్‌ను కలిసిన చైర్మెన్ లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-గణపురం

హైదరాబాద్ లోని గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ కార్యాలయంలో బుధవారం డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ జి లక్ష్మీబాయ్‌ని భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. భూపాలపల్లి మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనుల ఉత్తర్వులు త్వరగా జారి చేయాలని కోరారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఆయనవెంట మార్కెట్ సెక్రటరీ. కనక శేఖర్ హఫీజ్, తదితరులు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా దూలం కుమారస్వామిగౌడ్

ననవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధాన ఉపాధ్యాయుడిగా దూలం కుమారస్వామి గౌడ్ బాధ్యతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా ప్రధానోపాధ్యాయిని పోస్టు ఖాళీగా ఉంది. పెద్దాపురం పాఠశాలలో పనిచేస్తున్న కుమారస్వామి బదిలీపై గణపురం ప్రాథమిక పాఠశాలకు వచ్చినట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన కుమారస్వామిని పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.



ఆశావర్కర్ల సమ్మె @10వ రోజు

- సమస్యల పరిష్కారమే లక్ష్యం : సీఐటీయూ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సమస్యల పరిష్కారం కోరుతూ ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె బుధవారం 10వ రోజు కొనసాగింది. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ మండల కేంద్రంలో ఆశాలు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ఉద్యోగులకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం ఆశాలపై ఎందుకు కనికరం చూపడం లేదో తెలపాలన్నారు. ఆశ వర్కర్లకు ఎంత పని భారం పెరిగినా లెక్కచేయకుండా గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్నట్టు తెలిపారు. తక్షణమే వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఆశ వర్కర్ల కనీస వేతనం రూ18000 ఇచ్చి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఆపేది లేదని హెచ్చరించారు. ఆశ వర్కర్లు అరుణ స్వరూప సుమలత భాగ్యలక్ష్మి భవాని, రాణి, సరిత, వనజ, తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్డ్ వేతనం ఇచ్చి సమస్యలు పరిష్కరించాలి

- ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల

నవతెలంగాణ - ములుగు

ఆశా ల సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పది రోజుల సమ్మె చేస్తున్నా ప్రభుత్వం చర్చలు జరుపకపోవడం దుర్మార్గమైన చర్య అని తక్షణమే ఆశాలతో చర్చలు జరిపి ఆశాలకు ఫిక్స్డ్ వేతనం రూ.18000 ఇచ్చి ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చుంచు మంజుల డిమాండ్ చేశారు. బుధవారం 10వ రోజు సమ్మెలో భాగంగా రమాదేవి అధ్యక్ష జరిగిన భిక్షటన కార్యక్రమంలో మంజుల హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధులకు లేని పారితోషికాల పద్ధతి ఆశాలకు ఎందుకు అని అన్నారు. ఆశాలకు హెల్త్ కార్డులు, పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు 30 మార్కులు వేయిటేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు 106 రోజుల సమ్మె స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని పిలుపు నిచ్చారు. రమాదేవి, కవిత, సుజాత, స్వప్న, సారలక్ష్మి, రమా, యశోద, జ్యోష్న,రజిత, శ్రావణి, సుధారాణి, పద్మజా, సమ్మక్క, ఈశ్వరి.ఆదిలక్ష్మి, తదితరులు 50 మంది ఆశాలు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లు వినూత్న నిరసన

నవతెలంగాణ- తాడ్వాయి

ఆశ వర్కర్ల సమ్మెలో భాగంగా 10వ రోజు బుధవారం బిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నాలి జయసుధ మాట్లాడుతూ చాలీ చాలని వేతనాలతో ఆశా వర్కర్లు ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఆశాల సేవలు అమోఘం అంటూ మెచ్చుకున్న ప్రభుత్వం 9750 జీతంతో సరిపెట్టిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం రూ. 18000 ఇచ్చి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన విరమించేది లేదని చెప్పారు. మంకిడి రమాదేవి, కె నాగమణి, రజిని, రమాదేవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండలం కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం 10వ రోజు సమ్మె కొనసాగగా భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ అంటే తెలంగాణ ఆడబిడ్డలను నడి రోడ్డున నిలబెట్టాడమేనా అని ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కాళేశ్వరం, అంబటిపల్లి పీహెచ్‌సీ ఆశలు, తదితరులు పాల్గొన్నారు.

'హామీతో అంగన్‌వాడీల సమ్మె విరమణ'

నవతెలంగాణ -ములుగు

మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్‌స్పష్టమైన హామీతో అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె విరమిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కె సమ్మక్క బుధవారం ప్రకటించారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 24 రోజులపాటు నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. అంగన్వాడిల చలో హైదరాబాద్ కార్యక్రమం కు ములుగు జిల్లా నుండి సుమారు 400 మంది హాజరయ్యారని అన్నారు. ఈసందర్భంగా సీఐటీయూ అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర నాయకులను ప్రభుత్వ మంత్రి హరీష్ రావు మంత్రి సత్యవతి రాథోడ్ పిలిచి చర్చలు జరపగా నేడు సఫలమయ్యాయని అన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రెండు లక్షలు, ఆయాకు రూ.లక్ష, ప్రభుత్వ ఉద్యోగులకు ఇప్పుడు ఇస్తున్న మధ్యంతర భృతి 5శాతం ఇస్తామని, పీఆర్‌సీ ప్రకారం వేతనాలు పెంచుతామని, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని, సమ్మె కాలపు వేతనాలు కూడా చెల్లిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని అన్నారు. దీంతో అంగన్‌వాడీ ఉద్యోగులు రేపటినుండి తక్షణమే విధుల్లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

పెండింగ్ డీఏ విడుదల చేయాలి : రాజమౌళి

నవతెలంగాణ-గణపురం

రిటైర్డ్ ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల మూడు డిఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఐఆర్ 5శాతం ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. పెండింగ్ డీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మేడారం వనదేవతలకు బతుకమ్మ చీరలు..

- తొలి చీరను సమర్పించిన జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ- తాడ్వాయి

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా చెప్పుకునే మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలకు తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ మొదటి చీరను సమర్పించింది. ములుగు జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మొదటి చీరను సమ్మక్క సారలమ్మల తల్లులకు బుధవారం సమర్పించారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో పూజారులు, ఎం



డోమెంట్ అధికారులు డోలు వాయిద్యాలతో నివాసి సాంప్రదాయాల ప్రకారం స్వాగతం పలికారు. వనదేవతలకు పసుపు కుంకుమ చీర సారెతో పాటు బతుకమ్మ చీరలను సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏటా పండుగ పూట సంతోషంగా ఉండాలని మహిళ లోకానికి చీరలను అందజేస్తున్నట్లు నాగజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, తాసి ల్దార్ తోట రవీందర్, సర్పంచ్ చిడం బాబురావు, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు ఎనగందుల బాబురెడ్డి, రామారావు, కోటయ్య, సురేష్ శివరాజ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఆలం శోభారాణి, మహేష్ కష్ణయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, చందా హనుమంతరావు, సాంబశివరావు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగరడం ఖాయం : బడే నాగజ్యోతి

నవతెలంగాణ- తాడ్వాయి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. గురువారం మండలంలోని బయ్యక్కపేట, నార్లాపూర్, పడిగాపూర్, ఎల్బాక, మేడారం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. మొదట సమ్మక్క వనదేవత పుట్టింటి ఊరైన బయ్యక్కపేటలో మొక్కులు చెల్లించి, అనంతరం గ్రామంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లను మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య, సర్పంచ్ గుగ్రం రమ్మ సమ్మిరెడ్డి, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నార్లాపూర్ లో ప్రభుత్వం అందించే స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. 50మంది మహిళా కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అక్కడినుండి ఎల్బాక గ్రామానికి చేరుకొని 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



చేశారు. అనంతరం మేడారం చేరుకొని బతుకమ్మ చీరను సమర్పించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ... వివిధ పార్టీల వారు చెప్పే మాయమాటలు నమ్మి మోసపోవద్దని వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే లేకున్నా ములుగు జిల్లాగా ప్రకటించి, సీఎం కేసీఆర్ కేటాయిస్తున్న నిధులతోనే నియోజకవర్గ అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజలను చూసి ఓర్వలేకనే వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుక్కల శ్రీను, మాజీ సర్పంచ్ చందా లక్ష్మణరావు, చంద భూషణరావు, గంగసాని హేమలత, మహేందర్, వాసంపల్లి తిరుపతయ్య, నువ్వుల దేవేందర్, ఉపేందర్, వెంకన్న సునంద, కాయం ఎల్లయ్య, నాయకులు శివరాజ్ సురేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో డీఎంహెచ్‌ఓ పర్యటన



నవతెలంగాణ-మంగపేట

మండలంలో విష జ్వరాలు తీవ్ర స్థాయిలో ప్రబలుతూ ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న నేపథ్యంలో బుధవారం డీఎంహెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య మండలంలో పర్యటించారు. ముఖ్యంగా జ్వర పీడితులు అధిక సంఖ్యలో ఉండి ఇటీవల మరణాలు సంభవించిన బోరు నర్సాపురం, కోమటిపల్లి, కమలాపురం గ్రామంలోని ఒడిశా కాలనీల్లో పర్యటించారు. 10మంది హెల్త్ అసిస్టెంట్స్ స్థానిక ఏఎన్ఎంలతో బృందాలు ఏర్పాటు చేసి గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి జ్వర పీడితులను గుర్తించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు తీసుకెళ్లి వైద్య పరిరక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్సై రవికుమార్‌తో కలిసి మండలంలోని ఆర్ఎంపీ వైద్యలకు కౌన్సిలింగ్ కార్యక్రామం ఏర్పాటు చేశారు. వైద్యం కోసం ఆర్ఎంపీలను ఆశ్రయించే రోగులకు అధిక మోతాదు కలిగిన ఆంటీ బయోటిక్స్ వాడకూడదని హెచ్చరించారు. ల్యాబ్ పరీక్షలకు ఎక్కువ మోతాదులో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో ఫీవర్ ప్రొఫైల్ పరీక్షలకు రూ.1000 రుసుం మించొద్దని సూచించారు. పరీక్షలకు ప్రయివేట్ ల్యాబ్‌లకు బదులు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్ళమని సూచించాలన్నారు. గ్రామాల్లో వైద్యం నిమిత్తం వెళ్ళినప్పుడు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తన పర్యటనలో గ్రామాల్లో కనిపించిన మురుగు నీటి గుంతలను ఇసుకతో పూడ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో 307మందికి పరీక్షలు చేసినట్టు వెల్లడించారు. వైద్య బృందాల ద్వారా 3గ్రామాల్లో మొత్తం 1300 పై చిలుకు ఇండ్లను సందర్శించిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిఖిల్, నాగ అన్వేష్, సుజాత, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, భూపాల్ రెడ్డి, హెల్త్ అస్సిస్టెంట్స్ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య, ఆహారం అందించాలి : ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-గోవిందరావుపేట

విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారాన్ని అందించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండలం కర్లపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల(బాలురు)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న విద్యార్థుల వివరా లను వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిని తనిఖీ చేసి, ఎస్-ఎస్‌సి విద్యార్థులతో సంభాషించారు. పుస్తకాలు, మెటీరియల్, స్కూల్ బ్యాగ్ సరఫరా, రోజువారీ విద్యార్థుల డైరీ నిర్వహణ, గత సంవత్సరం టెన్త్ ఫలితాలు మొదలైన వాటిపై ఆరా తీశారు. వంటగదిలో వండిన ఆహారాన్ని పరిశీలించి మెనూ పాటిస్తున్నారా లేదా అని వార్డెన్‌ను అడిగి తెలుసుకున్నారు. క్యాంపస్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ప్రొవిజన్స్ స్టోర్ రూమ్‌ని తనిఖీ చేసి జీసీసీ సరఫరాలు, రిజిస్టర్‌లో స్టాక్ నమోదు, రోజువారీ



సమస్యలు రిజిస్టర్ నిర్వహణపై విచారించారు తాగునీటి వనరులు, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ పనితీరు, మిషన్ భగీరథ నీటి సరఫరా, బోర్ వెల్ లభ్యత తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్ మరమ్మతు సమస్య పరిష్కరించాలని ఐటీడీఏ ఏటూరునాగారం గణాంక అధికారి ఎం రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఏఎన్ఎంతో సంభాషించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ కల్పించాలి

ఏటూరునాగారం ఐటీడీఏ : యువతకు స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ అంశాలపై ఎక్కువ శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ తెలిపారు. మండల కేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఆయా విభాగాల్లో శిక్షణ పొందుతున్న వారి వివరాలను, కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఏపీవో వసంతరావు, జేడీఎం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

బీద కుటుంబాలకు చెక్కులు పంపిణీ

మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్



ప్రాంతానికి చెందిన బీర్ల నాగమణి ఇటీవల పాముకాటుతో మరణించగా మృతురాలి భర్త మల్లయ్య అభ్యర్థన మేరకు రూ.15వేల చెక్కును, ములుగు మండలం పందికుంట గ్రామానికి చెందిన భూక్య మహేశ్వరి అనారోగ్యానికి గురికాగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ట్రైబల్ వెల్ఫేర్ రిలీఫ్ ఫండ్ చెక్కులు బుధవారం ఐటీడీఏ పీఓ అంకిత్ అందజేశారు. ఏపీవో వసంతరావు, అకౌంట్స్ అధికారి సంతోష్ పాల్గొన్నారు.

దసరా సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో దసరా మొదటి వరుసలో ఉంటుంది. అందుకే స్కూల్స్, కాలేజీలకు ముందుగానే ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. ఈ సందర్భంగా బతుకమ్మ దసరా పండుగలను పురస్కరించుకొని రాష్ట్రంలోని బడులకు విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. అక్టోబర్ 13వ తేదీ నుంచి అక్టోబర్ 25వ తేదీ వరకు 13 రోజుల పాటు ప్రభుత్వ ప్రైవేట్ బడులకు సెలవులు ఉంటాయని తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని రకాల స్కూళ్లు ఈ సెలవులను పాటించాలని సూచించింది. అలాగే తెలంగాణలోని ఇంటర్మీడియట్ కాలేజీలకు మాత్రం 19 నుంచి 25 వరకు సెలవులివ్వాలని వెల్లడించింది.తెలంగాణలో దసరా సెలవులు గతేడాది 14 రోజులు ఉండగా ఈసారి మాత్రం 13 రోజులే ఇచ్చారు. తిరిగి అక్టోబర్ 26న పాఠశాలల తిరిగి తెరుచుకోనున్నాయి. తెలంగాణ ప్రజలు అక్టోబర్ 24వ తేదీన దసరా పండగ జరుపుకోనున్నారు. అక్టోబర్ 22న దుర్గాష్టమి అదే రోజు బతుకమ్మ పండుగ నిర్వహిస్తారు.ఈ నేపథ్యంలో స్కూళ్లు, కాలేజీలు, కార్యాలయాలకు తెలంగాణ ప్రభుత్వం ముందుగానే సెలవులు ప్రకటించింది.

సమ్మె విరమణ.. యదావిధిగా విధుల్లోకి..

- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క

నవతెలంగాణ-తాడ్వాయి

దాదాపు 20 రోజుల పాటు కొనసాగించిన సమ్మెను నేటితో విరమించుకున్నట్లు, గురువారం నుండి యధావిధిగా విధుల్లోకి వెళ్తున్నట్లు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కురేందుల సమ్మక్క తెలిపారు. ఇన్ని రోజులు చేసిన సమ్మె జీతం ఇస్తున్నట్లు ప్రకటించారు. టీచర్‌లకు రూ.రెండు లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్‌తో పాటు, మధ్యంతర భృతి(ఐఆర్) అంగన్‌వాడీలకు వర్తిస్తుందని ప్రకటించారని, బీఆర్ఎస్ మంత్రులు హరీష్ రావు సత్యవతి రాథోడ్‌తో జరిగిన చర్చలు సఫలం కావడంతో విరమించుకుంటున్నట్లు తెలిపారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-డెస్క్

సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం రేగొండ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రేగొండ మండలం కొత్తపల్లె-బి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, తిరుమలగిరి శివారు రావులపల్లిలో రూ.10లక్షల తో సీసీ రోడ్డు, రేగొండ గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, పెద్దంపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, దుంపిల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు, గూడపల్లి గ్రామంలో రూ.65 లక్షలతో సీసీ రోడ్లు, కొడవటంచ గ్రామంలో రూ.45 లక్షలతో సీసీ రోడ్లు, జోగయ్యపల్లిలో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, లింగాలలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు కాగా శంకుస్థాపనలు చేశారు. నూతనంగా నిర్మించిన తిరుమలగిరి, బాగిర్తి పేట, గుడేపల్లి గ్రామాల్లో పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం గ్రామాల్లో ఆడపడుచులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. యువతకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ విద్య, వ్యవసాయం, ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయి అని అన్నారు.



'మన ఊరు-మనబడి' ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 9 వైద్య కళాశాలలు ప్రారంభించినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో వైద్య కళాశాలను 100 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేశామని అన్నారు. పల్లెల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసి వైద్యులను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఎక్కడికో వెళ్లకుండా భూపాలపల్లి వైద్యశాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో గెలిచేది బీఆర్ఎస్ అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ జెడ్పీ చైర్మెన్ సాంబారి సమ్మారావు, ఎంపీపీ పున్నం లక్ష్మిరవి, జెడ్పీటీసీ సాయిని విజయ ముత్యం, పీఏసీఎస్ చైర్మెన నడిపల్లి విజ్జన్‌రావు, రైతుబంధు కోఆర్డినేటర్ హింగె మహేందర్, వైస్ ఎంపీపీ కుందూరు ఉమా విద్యాసాగర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రవీం దర్‌రావు, జిల్లా నాయకులు మోడెం ఉమేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, ప్రధాన కార్యదర్శి శంకర్, గండ్ర యువసేన మండల అధ్యక్షులు రజినీకాంత్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, కోడవటంచ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్ రెడ్డి, బుగులోని జాతర చైర్మన్ కడారి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఎంజీఎంలో చికిత్స పొందుతూ యువతి మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం... మండలకేంద్రానికి చెందిన చెక్క అంజలి(18) ఇంట్లో ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఇంటర్ వరకు చదివి ఇంటి దగ్గర ఉంటుంది. అప్పుడప్పుడు కడుపు నొప్పితో బాధపడుతూ మందులు వాడిన నొప్పి తగ్గలేదు. ఇటీవల ఇంట్లో వారు ఆమెకు పెళ్ళి సంబంధాలు చూస్తుండగా పెళ్ళి ఇష్టం లేక కడుపు నొప్పి భరించలేక బాధపడి మనస్తాపానికి గురై గత నెల 28న ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది. స్థానిక బంధువు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 3న రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి రాజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-మంగపేట

అంతర్జాలం వేదికగా జరిగే సైబర్ నేరాల పట్ల తగిన అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గోదరి రవి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చైతన్య డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటి బ్యూరో నిర్ణయం మేరకు మండలంలో ప్రతి బుధవారం సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో భాగంగానే బుధవారం చైతన్య డిగ్రీ కళాశాలలో సమావేశం ఏర్పాటు చేసి అంతర్జాలంలో జరిగే బ్యాంకింగ్ , ఉద్యోగ మరియు లోన్ ఆప్స్, ఓటిపి మోసాలపై విద్యార్థులకు తగిన అవగాహన కలిగించినట్లు రవి కుమార్ తెలిపారు.

అర్హులకు దళితబంధు ఇవ్వాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



అర్హులకు దళితబంధు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ కోరారు. బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు సుమారు 100మంది ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అర్హులకు కాకుండా పార్టీ ప్రతి నిధులకు దళిత బంధు ఇవ్వడంపై విమర్శించారు. దళితులు వ్యవసాయ కూలీలుగా వివిధ పనులలో కార్మికులుగా జీవనం సాగిస్తుంటే వారిని గుర్తించకుండా కేవలం పార్టీ జెండా మోస్తేనే దళిత బంధు ఇస్తామనడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకుల జోక్యం లేకుండా అధికారులే దళిత బంధు అర్హులని గుర్తించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మంథని రవితేజ మాదిగ, దళిత మహిళలు చింతకుంట దుర్గమ్మ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐదెకరాల రెవెన్యూ స్థలం జీపీకి అందజేత

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటిడిఏ

రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఏటూరునాగారం గ్రామ పంచాయతీకి ఇప్పటి వరకు అటవీశాఖ ఆధీనంలో ఉన్న రెవెన్యూ భూమిని స్థానిక తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ కుమార్ బుధవారం సర్పంచ్ ఈసం రామ్మూర్తికి అప్పగించారు. ఈసందర్భంగా సర్పంచ్ రామ్మూర్తి మాట్లాడుతూ ఇన్నాళ్లు అటవీ శాఖ ఆధీనంలో ఉన్న సెంట్రల్ నర్సరీకి చెందిన 5 ఎకరాల 7 గుంటల స్థలాన్ని రెవెన్యూ శాఖ ద్వారా గ్రామ పంచాయతీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ స్థలంలో మోడ్రన్ గ్రామ పంచాయతీ, ఈజీఎస్ ద్వారా మోడ్రన్ ఇంటిగ్రేటెండ్ మార్కెట్, కూరగాయల సంత, ఇతర అవసరాల కోసం దీనిని ఉపయోగించుకుంటామని చెప్పారు. చిల్డ్రన్ పార్క్‌ను కూడా తొలగించాల్సి ఉంటుందన్నారు. గ్రామస్తులు, ప్రజలు, అధికారుల సూచనల మేరకు మరో పార్క్‌ను ఏర్పాటు చేసుకుందామన్నారు. షాపింగ్ భవన సముదాయాలకు కూడా ఈ స్థలం ఉపయోగపడుతుందన్నారు. రాబోయే రోజుల్లో నగర పంచాయతీ, మున్సిపాలిటీ అయినా కూడా గ్రామ సచివాలయం సరిపోయేవిదంగా నూతన హంగులతో నిర్మించడానికి పక్కా ప్రణాళిక చేపడు తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీఓ కుమార్ ఆద్వర్యంలో భూమి చుట్టు హద్దులు ఏర్పాటు చేశామన్నారు. ఈ సర్వే నంబర్‌కు చెందిన స్థలం సుమారు రెంరెకరాలు కరకట్ట అవతల ఉందని, స్వాధీనం చేసుకొని జీపీ అవసరాలకు వినియోగిం చుకుంటామన్నారు. ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, జీపీ సిబ్బంది రవీందర్, వెంకన్న, దయాకర్, సీనియర్ అసిస్టెంట్ రాములు, తదితరులు పాల్గొన్నారు.

గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని అంకుషాపురం గ్రామంలో వరంగల్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం సర్పంచ్ గాలి చంద్ర మౌళి ప్రారంభించారు. పశువైద్యాధి, కారి శ్రీరామ్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. గోపాలమిత్ర సేవలను రైతులు వినియోగించుకోవాలని అన్నారు. కృత్రిమ గర్భధారణ ద్వారా మేలు జాతి దూడలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ శిబిరంలో 30 పాడి పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువైద్య సిబ్బంది వెంకటేష్, గోపాలమిత్ర సూపర్ వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రలు శ్రీనివాస్, చిరంజీవి, రాజేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

కీడలతో ఉత్తమ భవిష్యత్

నవతెలంగాణ-మంగపేట



యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ఉత్తమ భక్విష్యత్తును అందిస్తా యని ఎస్సై రవికుమార్ అన్నారు. ఎస్‌జిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రవికుమార్ టీ షర్ట్స్ అందించారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసానికి తోడ్పాటందిస్తాయని అన్నారు. కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, క్రికెట్ వంటి ఆటల్లో ఎంతో మంది యువత వారి ప్రతిభ ద్వారా మెరుగైన అవకాశాలు పొంది దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు వస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం

- ములుగు ఎమ్మెల్యే సీతక్క
- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-ములుగు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కోరారు. వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్, పాపయ్యపల్లి గ్రామాలకు చెందిన 120మంది బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ డబ్బులను నమ్ముకుంది

బీఆర్ఎస్ నాయకులు డబ్బులను నమ్ముకున్నారని, తాను నియోజక వర్గ ప్రజలను నమ్ముకున్నాని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన పార్టీ విస్తతస్థాయి సమావేశంలో సీతక్క మాట్లాడారు. తాను నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని, తనను ఓడించడానికి బీఆర్ఎస్ నాయకులు డబ్బు సంచులు పట్టుకొని తిరుగుతున్నారని అన్నారు. తొమ్మిదన్నరేండ్ల కేసీఆర్ పాలనలో ఒక్క ఇల్లు రాలేదని, దళితులకు మూడెకరాల భూమి రాలేదని, చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు రాలేదని, ఏక కాలంలో 1 లక్ష రూపాయల రుణమాఫీ జరగలేదని, ఇలా ఏ ఒక్కటి అందజేయలేదన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన పలువురితోపాటు 150మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీతక్క వెంట టీపీసీసీ సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాం రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్‌వాన్‌రెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్య క్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బండి శ్రీని వాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి, ఎంపీటీసీ బానోత్ భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టే కోళ్ల వెంకటేష్, వక్కల నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయ పాల్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ భిక్షపతి, మాజీ సర్పంచులు ఉన్నారు.



తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ- ములుగు

తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు చెల్లించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అటవీ జిల్లా అధికారి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి అంజద్ పాషా మాట్లాడుతూ... 2016 సంవత్సరం నుండి రావాల్సిన తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని, ఇతర జిల్లాలలో డబ్బులు చెల్లించారని,



ములుగు జిల్లాలో ఇతర రేంజ్ పరిధిలో చెల్లించి, ములుగు రేంజ్ పరిధిలో చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. 2016 నుండి 2023 వరకు తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు. ధర్నా అనంతరం ములుగు రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొట్టెం లింగస్వామి, నారాయణ, వెనుక సుగుణ, లక్ష్మి, సాంబయ్య, సమ్మక్క, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని సింగరేణి జీఎంకు వినతి

నవతెలంగాణ-గణపురం

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని సకాలంలో వేతనాలు అందేలా చూడాలని బుధవారం సింగరేణి జీఎంకు ఓసీ-త్రీ కాంట్రాక్ట్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని సింగరేణి ఓపెన్ కాస్ట్- ఓసి త్రీ, కాకతీయ లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఆదిత్య కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం కార్మికులకు 5 నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని ఇబ్బందులు పెడుతున్నారని జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆదిత్య కనెక్షన్‌కు సంబంధించిన యాజమాన్యం సింగరేణిలో ఆరు సంవత్సరాలు కార్మికులకు పని ఉందని హైదరాబాద్, వరంగల్ , చత్తీస్గడ్ లో పని చేసే ప్రదేశాల నుండి కార్మికులను ఇక్కడకు తీసుకొచ్చినట్టు తెలిపారు.

కానీ మే నెలలో ప్రొడ క్షన్ నిలిపివేయడంతో మార్చి నుండి సెప్టెంబర్ వరకు తమకు జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ పని ప్రారంభిస్తామని చెబుతూ.. వేరే పనులకు వెళ్లకుండా, జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ ను వేతనాలు ఇవ్వాలని నిలదీస్తే తనకు సింగరేణి నుంచి డబ్బులు రాగానే ఇస్తానని దాటవేస్తున్నట్టు చెప్పారు. ఐదు నెలలుగా వేతనాలు రాక 480 కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని అన్నారు. వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

స్నేహితుడికి రూ.20 వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల కేంద్రానికి చెందిన చిలుమల రాజేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. కాగా బాధితుడి పదవ తరగతి మిత్రులు(2006 బ్యాచ్) కలిసి జమ చేసిన రూ.20 వేలను ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బాల్యమిత్రుడైన అయిన రాజేష్ కు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈకార్యక్రమంలో చింతల మహేందర్, మురహరి భానుచందర్, పాశిగంటి మహేందర్, జెట్టి తిరుపతి, గుండ తిరుపతి, శ్రీపతి రమేష్, ఉయ్యాల రమేష్, కోడెల నరేష్, కర్నే కమలాకర్ తదితర బాల్యమిత్రులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ హామీల ప్రచారం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో బుధవారం తుక్కుగూడ లో జరిగిన విజయభేరి సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీల పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్. గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కష్ణ. యూత్ నాయకులు పోశాల మహేష్ గౌడ్. ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అభివద్ధి చేస్తుందోనని ప్రజలకు వివరించారు. కెసిఆర్ మాటలు వినవద్దని అబద్ధపు మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్ యాదవ్. గ్రంథం ఓధాకర్. బీసీ సెల్ ఉపాధ్యక్షులు నేరెళ్ల రాజు. సాంబయ్య. సతీష్. గణపురం యూత్ వైస్ ప్రెసిడెంట్ పరమేష్. తదితరులు ఉన్నారు.

సమయ పాలన పాటించని వైద్య సిబ్బంది

- ఇబ్బందులు పడుతున్న రోగులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో వైద్యాధికారితోపాటు సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంతో మండలంలోని ఆయా గ్రామాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు.పల్లెల్లో అసలే విష జ్వరాలు ప్రబలడంతో కొందరు ప్రయివేటు ఆసుపత్రులను, మరికొందరు తాడిచెర్ల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి పరుగులు తీస్తున్నారు.ఆరోగ్య కేంద్రములో వైద్య సేవలందించాల్సిన వైద్యాధికారి,ల్యాబ్ టెక్నీషి యన్, సిబ్బంది సమయ పాలన పాటించకుండా అందుబాటులో ఉండటం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు నిదర్శనమే బుధవారం మధ్యాహ్నం 12 గంటలు దాటిన వైద్యాధికారి,ల్యాబ్ టెక్నీషియన్ రాకపోవడమే. రోగులు అక్కడ ఉన్న సిబ్బందిని తమను పరీక్షించి మందులు ఇవ్వాలని అడుగగా వైద్యాధికారి రాలేదని,చిటి రాస్తేనే మందులు ఇస్తామని సిబ్బంది చెప్పినట్టుగా రోగులు వాపోయారు. ఆరోగ్య కేంద్రములో 24 గంటలు వైద్యాధికారి, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవాలందించాలని లేదంటే శాఖాపరమైన చర్యలు



తప్పవని ఇటీవల భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రా, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆదేశాలు జారీ చేసినప్పటికి,ఆదేశాలు బేఖాతర్ చేయడం గమనార్హం.

కేంద్ర ప్రభుత్వ పథకాలను నీరుగారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగు తోంద ని, రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు తగిన గుణ పాఠం చెబుతారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూ పాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కన్నం యుగంధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో కీర్తిరెడ్డి మాట్లాడారు. ప్రధని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలుజేస్తుంటే ముఖ్య మంత్రి కేసీఆర్ ఆ పథకాలను నీరు గారుస్తూ పథకాల పేరు మారుస్తున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం ప్రధాని మోడీ ఆయుష్మాన్ భారత్ ప్రవేశపెడితే సీఎం కేసీఆర్ ఆరోగ్యశ్రీ పథకం కిందకు తీసుకొచ్చి కేసీఆర్ బొమ్మ వేసుకొని ప్రచారం చేసుకుంటున్నాడని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరనీయకుండా సీఎం కేసీఆర్ లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి స్వార్ధ ప్రయోజనం కోసం కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి మారాడని అన్నారు. ఎన్నికల వేల వివిధ పథకాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తున్నారే తప్ప ఆ పథకాలకు నిధుల కేటాయింపు జరగలేదన్నారు. గణపురం మండలం మైలారం వద్ద ఎమ్మెల్యే గండ్ర



పామాయిల్ తోటల కోసం భూమిని కేటాయించు కున్నారని, అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తక్షణమే పేదలకు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద ఇండ్లు నిర్మించిస్తామని అన్నారు. మైలారం వద్ద అర్హులైన వారికి మాత్రమే స్థలం కేటాయించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో, భూపాలపల్లి నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయటం ఖా యమన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కన్నం యుగేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, వరంగల్ పార్లమెంటు కో కన్వీనర్ పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎరుకల గణపతి, పట్టణ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, తుమ్మేటి రామ్ రెడ్డి, మాచన వేణి రవీందర్, ఆసం సురేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వేషాల సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

6న వరంగల్‌లో కేటీఆర్ పర్యటన

రూ.900 కోట్ల అభివృద్ధి పనులు: చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ



తెలంగాణ రాష్ట్రంలో మాది గాంధీయవాదమని ప్రతిపక్ష పార్టీలైన బిజెపి కాంగ్రెస్ వి గాడ్సే మార్గమని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య లు అన్నారు. ఈనెల 6న రాష్ట్ర మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ , పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తదితరులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 6 న ఉదయం 9 గంటలకు మంత్రి కేటీఆర్ హనుమకొండ పర్యటనకు రానున్నారని తెలిపారు. సుమారు రూ.900 కోట్ల పనుల ప్రారంభం, మరికొన్ని శంకుస్థాపన లు ఉంటాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ అభివద్ధి పథంలోకి దూసుకుపోతుందని టెంపుల్ టూరిజం గా నగరం రూపొందనుందని తెలిపారు. కేటీఆర్ చేతుల మీదుగా హన్మకొండ ఆర్టీసీ మోడల్ బస్‌స్టేషన్ ఆధునికరణకు రూ.77 కోట్లు, భద్రకాళి పార్క్ రూ.10కోట్లు, వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలకు రూ.250 కోట్లు, కుడా నుండి రూ.50 కోట్లు, మహిళ భద్రతకు భరోసా కేంద్రానికి రూ.2కోట్లు, రూ.1.5 కోట్లతో డిజిటల్ లైబ్రరీ, రూ.1.5 కోట్లు కటిక కులస్తులకు, మున్నూరు కాపు సంఘానికి ఎకరం స్థలంలో రూ.5.5 కోట్ల భవనం, అలంకార జంక్షన్ అభివద్ధికి రూ.5 కోట్లు, అలాగే ఐటీ అభివద్ధికి మదికొండలోకాకుండా నగరంలో డైట్ సమీపంలో ఐటీ టవర్ ఏర్పాటు, రూ.2కోట్లతో నిర్మించిన ఆర్అండ్‌బి అతిథి గృహం ప్రారంభం, హంటర్ రోడ్డు లో రజక భవన్‌కు రూ.6 కోట్లు, తదితర అభివద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు.

కుడా గ్రౌండ్‌లో కార్యకర్తల సమావేశం

కేటీఆర్ పలు అభివద్ధి పనులు శంకుస్థాపన తర్వాత సాయంత్రం హనుమకొండలోని కూడ గ్రౌండ్లో 30 వేల మంది బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలిపారు.ప్రధానమంత్రి స్థాయిలో మోడీ పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని కేటీఆర్ ముఖ్యమంత్రి కావాలంటే రాష్ట్రంలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్ణయిస్తారని కనీసం ముగ్గురు కూడా లేని బీజేపీ ఏ విధంగా నిర్ణయిస్తుందో అర్థం కావడం లేదన్నారు. బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందని ప్రజలని కించపరిచే విదంగా మాట్లాడుతున్నారని అన్నారు. వేము గాంధీని పూజిస్తుంటే...బీజేపీ నేతలు గాడ్సేని పూజిస్తున్నారని మాకు బీజేపీతో పని లేదని ఎన్డీయేలో చేరాల్సిన అవసరం మాకు లేదని స్పష్టం చేశారు.మోడీకి తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉంటే విభజన హామీలు ఎందుకు నెరవేరుస్తలేరని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్లు కూడా రావని ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఒడిపోతారని అన్నారు. ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 6న కేటీఆర్ పరకాల నియోజకవర్గంలో కూడా పర్యటన ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కేటీఆర్ పై మోడీ వ్యాఖ్యలు సరికావని దేశ ప్రజలంతా రాష్ట్రం వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బీజేపీ,కాంగ్రెస్ డిపాజిట్లు గల్లంతు అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతరానికి వరం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

నవతెలంగాణ-సంగెం



మండల కేంద్రంలో జరిగిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ సభలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి, తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ రాష్ట్ర నవతరానికి గొప్ప వరమని అన్నారు. మండల కేంద్రంలో జరిగిన కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తో కలిసి కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ ను యువత కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ భారత దేశంలో నే భారీ యువజన, క్రీడాభివృద్ధి పథకం గా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ స్కీం చరిత్ర లో ఎప్పటికీ నిలుస్తుందన్నారు .రైతు బంధు,భీమా, కేసీఆర్ కితదితర గొప్ప ప్రభుత్వ పథకాల వరుసలో కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ కూడా యువత కు ఆసరా నిలిచి,వారి కలల సాకారానికి బాటలేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆంజనేయ గౌడ్ ను ఎంఎల్ఏ మరియు ఇతర ప్రజాప్రతినిధులు గజ మాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పీటీసీ, సర్పంచ్ లు, అధికారులు, యువత, మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల భిక్షాటన

నవతెలంగాణ-భీమదేవరపల్లి



తమ సమస్యలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆశా కార్యకర్తలు బుధవారం బిక్షాటన చేశారు చాలీచాలి వేతనాలతో పనిచేస్తున్నామని ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధగా ఉందన్నారు చిరు ఉద్యోగులపై ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు ఎండను సైతం లెక్కచేయకుండా బిక్షాటన చేస్తుండగా ప్రజలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో ముల్కనూర్ వంగర పి హెచ్ సి ల పరిధి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన జన్ను లింగయ్యకుటుంబాన్ని జడ్పీహెచ్ఎస్ ఎస్ఎస్‌సీ ఫౌండేషన్ మిత్రులు పరామర్శించి ఆర్థిక చేయూతనందించారు. ఈ సందర్భంగా మిత్రుల ఫౌండేషన్ ద్వారా రూ.5016 ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మిత్రులు మేకల హరిశంకర్, పిట్టల చిరంజీవి, మోటం కిరణ్‌కుమార్, ఎస్టీ.రాజు, ఇమ్మడి నాగరాజు, పోలు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలకు హరివిల్లు ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మల్లారెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హరివిల్లు ఫౌండేషన్ హైదరాబాద్ వారు నాలుగు ట్యాబ్‌లను బహూకరించారు. విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందివ్వాలన్న ఉద్దేశ్యంతో ఫౌండేషన్ ద్వారా నలుగురు విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేసినట్లు సినీ స్టార్లు నాని, పాప్ సింగర్ స్మిత తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు వెంకన్న ఫౌండేషన్ నుంచి సాంకేతిక పరిజ్ఞానం అందించేందుకు సహకరించిన స్థానికుడు ఆల్ల నరేష్, ఉపాధ్యాయులు రఘుచందర్, తిరుపతయ్యలకు, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు రేగ కాంతారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీల అరెస్ నియంతృత్వ చర్య

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఛలో హైదరాబాద్ వెళ్లకుండా అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వం నియంతత్వ పాలనకు నిదర్శనమని తెలంగాణ జేఏసీ చైర్మన్ దేగల సారయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణికుంట్ల బిక్షపతిలు అన్నారు పోలీసులు అరెస్ట్ చేసిన అంగన్వాడీలకు వారు పండ్లు పంపిణీ చేశారు. హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా రాత్రి వేళల్లో మగ పోలీసులు ఇళ్లలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేయడం సరైందికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపే హక్కు అంగన్‌వాడీలకు ఉందన్న విషయం ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

ఇందిరాపార్కుకు తరలిన అంగన్‌వాడీలు

ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు మండలంలోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు భారీ ఎత్తున తరలి వెళ్లారు. పోలీసులు ముందస్తుగా అరెస్టు చేస్తారని భావించిన అంగన్వాడి ఆయాలు టీచర్లు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ కు వెళ్లారు. మరికొంతమందిని బుధవారం ఉదయం అరెస్టు చేయడం ప్రభుత్వ దుర్మార్గ చర్య అని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు నాయకులు కే.జమున. ఎన్ శోభ, పి.శోభారాణిలు అన్నారు. అంగన్వాడీలపై ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణి మానుకోవాలని డిమాండ్ చేశారు.

హసన్‌పర్తి: ప్రభుత్వం న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లను అక్రమంగా అరెస్టు చేయడం అమానుషమని స్వరూపరాణి అన్నారు. మండల కేంద్రంలోని హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో అరెస్టు అయిన తోటి అంగన్‌వాడీ టీచర్లనుద్దేశించి మాట్లాడారు. నిస్వార్థంతో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, కిశోరబాలికలకు సేవ చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరికాదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, రజనీ, రాజేశ్వరి, ఉమ, భవాని, విమల, కమల, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలపై అవగాహన సదస్సు

ఔషధ తనిఖీ అధికారుల సంఘం జాతీయ అధ్యక్షులు గుండెమీది కోటేశ్వరరావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



అక్టోబర్ 19, 2023 నుండి నవంబర్ 9, 2023 వరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతి ద్వారా తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ ఆరుగురు సభ్యుల ఎన్నికల కోసం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్ ఆడిటోరియంలో డీన్ ప్రొఫెసర్ వై నరసింహ రెడ్డి ప్రిన్సిపాల్ ప్రసాద్ ప్రొఫెసర్ కష్ణవేణి, ప్రొఫెసర్ గాదె సమ్మయ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం అయినది. ముఖ్యఅతిథిగా ఔషధ తనిఖీ అధికారుల సంఘం జాతీయ అధ్యక్షుడు గుండమీది కోటేశ్వరరావు హాజరై ఎన్నికల విధివిధానాలను వివరించారు. రిజిస్టర్ పోస్టు ద్వారా వచ్చిన బ్యాలెట్ పేపర్ ని నింపిన తర్వాత, మళ్లీ రిజిస్టర్ పోస్టులో కౌన్సిల్ అడ్రస్కు నవంబర్ 9వ, 2023 సాయంత్రం 5 గంటల వరకు అందేటట్లు పంపాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా బ్యాలెట్ పేపర్లు ఇతరుల చేతిలో పెట్టొద్దనిదీనివల్ల క్రిమినల్ కేసులతో పాటు, రిజిస్ట్రేషన్ కూడా క్యాన్సల్ అయ్యే అవకాశం ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రొఫెసర్ వై నరసింహ రెడ్డి, ప్రొఫెసర్ స్సమ్మయ్య , ఆరోగ్య ఫార్మసీ ఎండి డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నేను ప్రొఫెషనల్ సర్వీసులు సమాజానికి ఇస్తున్నానని తెలిపారు.

జర్నలిస్ట్ రాజ్ కుమార్‌కు బీఎస్‌ఏ అవార్డు

నవతెలంగాణ-భీమదేవరపల్లి

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జాతీయ స్థాయిలో ఇచ్చే అవార్డుకు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామా నికి చెందిన జర్నలిస్ట్ మాడుగుల రాజ్‌కుమార్ ను ఎంపిక చేసినట్లు అకా డమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్‌లు తెలిపారు. 14 ఏళ్లుగా పత్రిక రంగంలో విశిష్ట సేవ లు అందించినందుకుగాను సేవా రత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు పే ర్కొన్నారు. వచ్చే నెల 15న ఢిల్లీలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అ వార్డు అందజేయనున్నట్లు తెలిపారు. రాజ్ కుమార్ సేవా రత్న అవార్డు కు ఎంపిక కావడం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు.

క్రీడాకారులను అభినందించిన సాట్ చైర్మన్

నవతెలంగాణ- హనుమకొండ



రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన క్రీడాకారులను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయ గౌడ్ అభినందించారు. బుధవారం హనుమకొండ జరిగిన సమా వేశంలో ఇటీవల జరిగిన రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించిన హనుమకొండ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ యువజన కీరాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, కోచులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-హనంకొండచౌరస్తా



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లు ముఖ్యమంత్రి వైఖరికి నిరసనగా బుధవారం హనుమకొండ చౌరస్తాలో భిక్షాటన చేశారు. లేప్రసీ, టీబి కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని లేనిచో రాబోవు కాలంలో ఉద్యమాన్ని ఉధతం చేస్తామని రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు సీహెచ్.శ్రీవాణి, సుభాషిణి, కరుణలత, రాణి, ఈసంపెల్లి శోభ, సింగారపు రమ, వజ్ర తదితరులు పాల్గొన్నారు.

యువత మంచి నడవడిక అలవార్చుకోవాలి. సీఐ రవిరాజు

సైబర్ నేరాల పట్ల అవగాహన



నవతెలంగాణ-ఆత్మకూర్

యువత చదువుకునే వయసులోనే మంచి నడవడిక అలవార్చుకోని ఆదర్శంగా నిలవాలని స్థానిక సీఐ రవి రాజు సూచించారు.బుధవారం ఆత్మకూర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల పట్ల యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ రవి రాజు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల యువత,విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు.ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల వినియోగంలో సైబర్ నేరాల దాడి అధికంగా ఉందని అన్నారు. తెలియని నెంబర్ల నుండి ఫోన్ కాల్స్ వచ్చి ఓటీపీ,బ్యాంకులకు సంబంధించిన లావాదేవీల వివరాలు అడిగితే చెప్పకుండా ఉండాలని వెంటనే పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు. ఫేస్బుక్,ఇంస్టాగ్రామ్ వాటి మోసాలను వివరిస్తూ,100 డయల్ ,1930 వాటి యొక్క ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించి పలు సూచనలు చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, కళాశాల బోధకులు పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు. పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com



పుట్ట మధు త్వరగా కోలుకోవాలని పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బి ఆర్ ఎస్ పార్టీ మంథని ఎంఎల్ఏ అభ్యర్థి పుట్ట మధు, త్వరగా కోలుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ అంబటిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తి మల్లేష్ ప్రత్యేక పూజలు నిర్వాంించారు. బుధవారం మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయం లో పత్తి మల్లేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద పాదయాత్ర లో పాల్గొన్న పుట్ట మధు అనారోగ్యం పాలైన విషయం విదితమే అన్నా రు.చికిత్స పొందుతున్నారని వివరించారన్నారు.పుట్ట మధు త్వరగా కోలుకుని పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని పూజలు చేశామన్నారు.



సీఎం ఆటల కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-మల్హార్ రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని గ్రామపంచాయతి ఆవరణలో సీఎం స్పోర్ట్స్ కిట్స్‌ను మండల ఎంపీపీ చింతలపల్లి మల్హాల్‌రావు, ఎంపిడిఓ నరసింహమూర్తి, తహశీల్దార్ శ్రీనివాస్‌లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏపీఓ హరీశ్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, వార్డు సభ్యులు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద పూసల నిరాహార దీక్ష

విజయవంతం చేయాలి
పూసల సంఘం జిల్లా అధ్యక్షులు
ముదురుకోల సదానందం

నవతెలంగాణ- ములుగు

ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద జరిగే పూసల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు ముదురుకోల సదానందం బుధవారం పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పూసల కులాన్ని వెనకబడ్డ జాతి ఎంబీసీలో చేర్చాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 7 న (శనివారం) రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇందిరా పార్కులో జరుగు నిరాహార దీక్ష కార్యక్రమంలో ములుగు జిల్లా పూసల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.



సిద్ధమైన తుది ఓటర్ జాబితా...

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -ములుగు

జిల్లాలో ఓటరు జాబితా సిద్ధమైంది. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తుది ఓటర్ జాబితాను విడుదల చేసినట్లు ప్రకటించారు. ములుగు జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో తుది ఓటరు జాబితా విడుదల చేశామని, 1 లక్ష 8 వేల 588 మంది పురుషులు, 1లక్ష 12 వేల 277 మంది మహిళలు, 21 ఇతర జెండర్, మొత్తం 2 లక్షల 20 వేల 886 మంది ఓటర్లు తుది జాబితాలో ఉన్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఇక మండల వ్యాప్తంగా ములుగు మండలంలో 23867 పురుషులు ఉండగా 25233 మంది మహిళలు 8 మంది ట్రాన్స్ జెండర్ లు కలిపి మొత్తం 49108 మంది ఉన్నారు. వెంకటాపూర్ మండలంలో 31298 మంది మొత్తం ఓటర్లు కాక వారిలో 15405 పురుషులు 15892 మంది మహిళలు ఒక ట్రాంజెండర్లు ఉన్నారు. ఇక గోవిందరావుపేట మండలంలో పురుషులు 11505 మహిళలు 12159 ట్రాన్స్ జెండర్ లు 2 మొత్తం కలిపి 23666 ఓటర్లు ఉన్నా రు. తాడ్వాయి మండలంలో 17298 మంది ఓటర్లు కాగా వారిలో పురుషులు 8516



మహిళలు 8782 ఉన్నారు. ఏటూరునాగారం మండలంలో మొత్తం 22374 మంది ఓటర్లు ఉండగా వీరిలో 10901 పురుషులు 11468 మహిళలు ట్రాన్స్ జెండర్లు ఐదుగురు ఉన్నారు. కన్నాయిగూడెం మండలంలో 8914 మొత్తం ఓటర్లు కాగా వీరిలో 4421 పురుషులు 4493 మహిళలు ఉన్నారు. మంగపేట మండలంలో మొత్తం 37034 ఓటర్లు కాగా వీరిలో పురుషులు 18501, మహిళలు 18530, ట్రాన్స్ జెండర్లు ముగ్గురు ఉన్నారు. కొత్తగూడ మండలంలో మొత్తం 22567 మంది ఓటర్లు కాగా వీరిలో పురు షులు 11130, మహిళలు 11436 ట్రాన్స్ జెండర్‌లు 1 ఉన్నారు. గంగారం మండ లంలో మొత్తం 8627 మంది ఓటర్లు కాగా వీరిలో 4342 మంది పురుషులు 4284 మంది మహిళలు ఉన్నారు. కాగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్లే పురుషుల కంటే ఎక్కువ సంఖ్యలో ఉండగా గెలుపుకు వీరి ఓట్లు కీలకంగా మారనున్నాయి.

ఓటర్ల తుది జాబితా ప్రదర్శన : తహసీల్దార్

నవతెలంగాణ-మల్హార్‌రావు

24వ అసెంబ్లీ మంథని నియోజకవర్గంలోని మల్హార్ రావు మండలంలోని అన్ని గ్రామాల్లోని 22 పోలింగ్ బూతుల వద్ద ఓట్లను ప్రదర్శించడం జరిగిందని మండల తహశీల్దార్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో ఇప్పటికి మొత్తం 21,168 ఓటర్లు ఉండగా ఇందులో స్త్రీలు 10,727,పురుషులు 10,441 ఉన్నట్లుగా తెలిపారు.01/10/2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. మండలంలో కొత్త,పాత ఓటర్లు ఇతర వివరాలను సంబంధించిన బూత్ లెవల్ అధికారుల వద్ద చూసుకోవాలన్నారు.

మట్టిలో మాణిక్యాలు ఏజెన్సీ విద్యార్థులు

క్రీడల ముగింపులోఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏజెన్సీలో మట్టిలో మాణిక్యాలు ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి కి వెళ్తున్నారని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడాకారులను ఆమె కలుసుకొని మాట్లాడారు. క్రీడలు మానిసికోల్లాసానికి దోహదప డుతాయన్నారు. క్రీడలను గొప్పగా నిర్వహించినందుకు పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

క్రీడలను అలవర్చుకోవాలి : ఎస్సై కష్ణప్రసాద్

చదువుకునే విద్యార్థులు క్రీడల అలవర్చుకోవాలని ఎస్సై కష్ణప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా ముగింపు క్రీడలకు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు చురుకుదనం వస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. పోలీసుశాఖకు వచ్చేందుకు క్రీడలు ఆసక్తి చూపాలన్నారు. పోలీసుశాఖలో ఉద్యోగాలు పొందేందుకు తమ వంతు సాయం అందజేస్తామన్నారు. క్రీడాకారులు, ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహిస్తామన్నారు. సన్మార్గంలో నడిచి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యకమంలో జిల్లా విద్యాశాఖ ఏఎంఓ బద్దం సుదర్శన్‌రెడ్డి, కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ క్రీడా





జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, హెడ్మాస్టర్లు వాసం వరప్రసాద్, మల్లయ్య, ఐటీడీఏ స్పోర్ట్స్‌ఆఫీసర్ ఆదినారాయణ, పీడీలు, పీఈటీలు స్వరూప, రమేష్, వెంకన్న, శ్రీనివాస్, బాలరాజు, రవి, మల్లయ్య, వేణు, లక్ష్మన్, కాంగ్రెస్ నాయకుడు పోగుల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఆశ వర్కర్ల వినూత్న నిరసన

నవతెలంగాణ- తాడ్వాయి/మహాదేవపూర్

ఆశ వర్కర్లు నిర్వహించే సమ్మె భాగంగా 10వ రోజు గురువారం తాడ్వాయి, మహాదేవపూర్ మండలాల్లో బిక్షాటన చేస్తూ వినూ్నత్న రీతిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

